



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం, సెప్టెంబరు 19, 2024

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-




## జమిలి ఎన్నికలకు క్యాబినెట్ ఓకే

కోవింద్ కమిటీ నివేదికకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం

100 రోజుల ఎడంతో రెండు దఫాల్లో ఎన్నికలు

తొలుత లోక్‌సభ, అసెంబ్లీలకు రెండోదశలో స్థానిక సంస్థలకు

వచ్చే పార్లమెంటు సమావేశాల్లో బిల్లు పెట్టే అవకాశం

హైదరాబాద్: దేశంలో జమిలి ఎన్నికలకు (ఏకకాల ఎన్నికలకు) ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర క్యాబినెట్ బుధవారం ఆమోదం తెలిపింది. దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికల నిర్వహణకు సంబంధించి మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ కమిటీ రూపొందించిన నివేదికను ఈ మేరకు ఆమోదించింది. వచ్చే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశపెట్టే అవకాశాలున్నట్టు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తులు, హైకోర్టు మాజీ న్యాయమూర్తులు, మాజీ ఎన్నికల ప్రధాన కమిషనర్లు సహా 32 పార్టీలు జమిలి ఎన్నికలను సమర్థించినట్టు కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా నేతృత్వంలోని ప్యానెల్ వెల్లడించింది. ప్రస్తుత ఎన్డీఏ సర్కారు హయాంలోనే జమిలి ఎన్నికలు నిర్వహిస్తామని అమిత్ షా ఇటీవల స్పష్టంచేశారు. స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలోనూ ప్రధాని మోదీ జమిలి గురించి ప్రస్తావించారు.



### మరోమారు కోవిడ్ పంజా

కొత్త వేరియంట్ గుర్తింపు

7 లో..



3 లో..

### నల్లగొండ బీఆర్ఎస్ కార్యాలయం కూల్చేయండి

అనుమతి లేకుండా నిర్మించడంపై హైకోర్టు ఆగ్రహం

## డీఎస్పీగా నిఖత్ జరీన్

నియామకపత్రం అందచేసిన డీజీపీ



**హైదరాబాద్, సెప్టెంబర్ 18:** భారత స్టార్ బాక్సర్ నిఖత్ జరీన్‌కు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త అందించింది. నిజామాబాద్‌కు చెందిన బాక్సర్ నిఖత్ జరీన్‌కు డీఎస్పీ ఉద్యోగం లభించింది. ఈ మేరకు తెలంగాణ డీజీపీ జితేందర్ చేతుల మీదుగా నిఖత్ జరీన్ డీఎస్పీగా నియామక పత్రం అందుకున్నారు. నిఖత్ జరీన్‌కు మూడేళ్ల పాటు ప్రొబెషనరీ ట్రైనింగ్ ఉంటుంది. కాగా, గత నెల 1న జరిగిన కేబినెట్ సమావేశంలో ఆమెను గ్రూప్ వన్ స్థాయి అధికారిగా నియమించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. సెక్షన్ 4లోని తెలంగాణ రెగ్యులేషన్ ఆఫ్ అపాయింట్‌మెంట్స్‌కు సవరణ చేసి స్టార్ బాక్సర్ నిఖత్ జరీన్ కు గ్రూప్ 1 స్థాయి ఉద్యోగం ఇవ్వాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వం హెూంశాఖను ఆదేశించింది.

## పరారీలో జానీ మాస్టర్

- డ్యాన్స్ మాస్టర్‌పై పోక్సో కేసు
- బృందాలుగా గాలిస్తున్న పోలీసులు
- జానీది లవ్ జిహాదీ కేసన్న బీజేపీ మహిళా మోర్చా

3 లో..






## పిల్లల భవిష్యత్ కోసం దీర్ఘకాలం పెట్టుబడి

- అమల్లోకి ఎన్‌పీఎస్ వాత్సల్య పథకం
- ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రారంభం

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18 :** పిల్లల కోసం బడ్జెట్‌లో ప్రకటించిన ఎన్‌పీఎస్ వాత్సల్యను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బుధవారం ప్రారంభించారు. పిల్లల భవిష్యత్ కోసం దీర్ఘకాలం పెట్టుబడి పెట్టాలనుకునే వారు ఈ పెన్షన్ ఖాతాను వినియోగించుకోవచ్చు. ఎన్‌పీఎస్ వాత్సల్య ఖాతాను అన్‌లైన్‌లో లేదా బ్యాంక్ శాఖను లేదా పోస్టాఫీసులో ప్రారంభించొచ్చు. ఎన్‌పీఎస్ వాత్సల్య ఖాతాలో కనీసం రూ.1000 మదుపు చేయొచ్చు.

మిగతా 2 లో



## పరిశ్రమలకు విద్యుత్ చార్జీల 'హైటెన్షన్'!

హెచ్‌టీ కేటగిరీలో పెరగనున్న విద్యుత్ చార్జీలు, ఫిక్స్‌డ్ చార్జీలు

11 కేవీ కనెక్షన్ల చార్జీలకు సమానంగా 33/ 132/ఆపై కనెక్షన్ల చార్జీల పెంపు

## తెలంగాణ వడ్డించిన విస్తరి

2028 నాటికి వార్షిక బడ్జెట్‌ను రూ.7 లక్షల కోట్లకు చేరుస్తాం

'ఎంఎస్ఎంఈ పాలసీ 2024' ఆవిష్కరణలో సీఎం రేవంత్‌రెడ్డి

వ్యవసాయ కుటుంబాలు ఉపాధి, వ్యాపార రంగాల్లోనూ ఎదగాలి

స్కిల్స్ యూనివర్సిటీ కోసం రూ.500 కోట్ల కార్పస్ ఫండ్ సేకరిస్తాం

అప్పట్లో ఏపీలో ఎకరం అమ్మితే తెలంగాణలో పదెకరాలు వచ్చేవి

ఇప్పుడు ఇక్కడ ఎకరం అమ్మితే.. ఏపీలో వందెకరాలు కొనొచ్చు..



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రం వడ్డించిన విస్తరి వంటిదని.. చైనా బయట పెట్టుబడులకు తెలంగాణ గమ్యస్థానంగా నిలిచేందుకు అనేక అనుకూలతలు ఉన్నాయని ముఖ్యమంత్రి ఎను ముల రేవంత్‌రెడ్డి చెప్పారు. సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) రంగం బలోపేతంతో వేగంగా ఆర్థికాభివృద్ధి సాధిస్తామని పేర్కొన్నారు. ఎంఎస్ఎంఈల ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగుపర్చి.. ప్రస్తుతం రూ.3 లక్షల కోట్లుగా ఉన్న రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను 2028 నాటికి రూ.7 లక్షల కోట్లకు చేర్చడం లక్ష్యంగా పనిచేస్తామని ప్రకటించారు. బుధవారం హైదరాబాద్ శిల్ప కళావేదికలో 'తెలంగాణ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల పాలసీ%-%2024'ని సీఎం రేవంత్ ఆవిష్కరించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, పరిశ్రమల శాఖ అధికారులు, పారిశ్రామిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్న ఈ భేటీలో పారిశ్రామిక ప్రగతికి

(మిగతా 2వ పేజీలో)

## హరియాణా ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసిన ఖర్గే



న్యూఢిల్లీ: హరియాణా శాసనసభ ఎన్నికలు సమీపిస్తుండటంతో కాంగ్రెస్ పార్టీ బుధవారం తమ హామీల చిట్టీని బహిర్గతం చేసింది. తాము అధికారంలోకి వస్తే ప్రజల సంక్షేమం కోసం ఏం చేస్తామనే విషయాన్ని మేనిఫెస్టోలో వివరించింది. పేద, మధ్య తరగతి ప్రజలు, మహిళలు, రైతులకు వరాలు కురిపించింది. మహిళలకు ప్రతి నెల రూ.2,000 ఆర్థికసాయం, రూ.500కే గ్యాస్ సిలిండర్ సహా పలు వర్గాలపై వరాల జల్లు కురిపించింది. ఏడు కీలకమైన హామీలు ఇచ్చింది. ఈ మేరకు మంగళవారం ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, హరియాణ మాజీ ముఖ్యమంత్రి భూపేందర్ సింగ్ హుడా, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ్ భాన్‌ల సమక్షంలో



# పోలీస్ అధికారికి సన్మానం

**గణేష్ నిమజ్జనం సందర్భంగా ఈస్ట్ జోన్ అడిషనల్ డీసీపీ నరసయ్యను సన్మానిస్తున్న ఖైరతాబాద్ భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి కన్వీనర్ కే నర్సింగ్ గౌడ్ తదితరులు** - హైదరాబాద్, వార్త మిర్రర్



# మార్కండేయనగర్‌లో గణనాధుని లడ్డును దక్కించుకున్న శిరందాసు నరేందర్



వార్త మిర్రర్, గండిపేట్: సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని మార్కండేయ నగర్ కాలనీ లో ప్రతిష్టించిన గణనాధున్ని మంగళవారం నిమజ్జనానికి తీసుకెళ్లారు. నిమజ్జనానికి ముందు లడ్డూ వేలంపాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ లడ్డూ వేలంపాటలో రూ.1.03 లక్షలకు స్థానికుడు శిరందాసు నరేందర్ దక్కించు కున్నాడు. ఈ సందర్భంగా లడ్డూను కైవసం చేసుకున్న శిరందాసు నరేందర్ మాట్లాడుతూ.. గణనాధుని ఆశీస్సులు ఎల్లవేళలా అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. గణనాధుని లడ్డును స్వీకరిస్తే ఇంట్లో అందరికీ మంచి జరుగుతుందని, అందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉంటారని తెలిపారు. స్వామివారి లడ్డు ప్రసాదం స్వీకరించడం సంతోషాన్నిచ్చిందని వెల్లడించారు.

# చంద్రయాన్-4కు గ్రీన్‌సిగ్నల్

అవసరమైన సాంకేతికతల అభివృద్ధి, ప్రదర్శన కోసం చేపట్టనున్న 'చంద్రయాన్-4' మిషన్‌కు కేంద్ర మంత్రివర్గం బుధవారం ఆమోదం తెలిపింది. ఇందుకు రూ.2,104.06 కోట్లు కేటాయించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో సమావేశమైన మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ నిర్ణయాలను కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. శుక్రగ్రహాన్ని అధ్యయనం చేయడం కోసం దాని కక్ష్యలోకి వ్యోమనౌకను పంపించేందుకు చేపట్టనున్న 'వీనస్ ఆర్బిటర్ మిషన్'(శుక్రయాన్-1)కు రూ.1,236 కోట్లు కేటాయించింది. పాక్షిక పునర్వినియోగానికి అవకాశం ఉండే నెక్ట్స్ జెనరేషన్ లాంచ్ వెహికిల్(ఎన్జీఎల్వీ)కి సైతం క్యాబినెట్ ఆమోదం తెలిపింది. 2035 నాటికి భారతీయ అంతరిక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాలనే లక్ష్యంలో భాగంగా కీలకమైన ఎన్జీఎల్వీతో పాటు మూడు డెవలప్‌మెంటల్ విమానాలు, ఇతర అవసరమైన సాంకేతికత అభివృద్ధి కోసం రూ.8,240 కోట్లు కేటాయించింది.

**గిరిజనుల కోసం కొత్త పథకం**

దేశవ్యాప్తంగా గిరిజనుల సామాజిక, ఆర్థిక స్థితిగతులను మెరుగుపర్చేందుకు గానూ రూ.79,156 కోట్ల వ్యయంతో ప్రధానమంత్రి జనజాతీయ ఉన్నత్ గ్రామ అభియాన్ పథకం అమలు చేసేందుకు మంత్రివర్గం ఆమోదించింది. యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్, ఎక్స్‌టెండెడ్ రియాలిటీ(ఏవీజీసీ-ఎక్స్ఆర్) కోసం నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్(ఎన్‌సీఓఈ)ను ఏర్పాటు చేయడానికి ఆమోదం తెలిపింది. 2024-25 రబీ సీజన్‌కు ఫాస్ఫాటిక్, పొటాస్సిక్(పీ అండ్ కే) ఎరువుల సబ్సిడీగా రూ.24,474.53 కోట్లు కేటాయించేందుకు ఆమోదం తెలిపింది. రైతుల పంటలకు మెరుగైన ధరలు అందేలా చూసేందుకు, నిత్యావసరాల ధరలు స్థిరంగా ఉంచేందుకు రూ.35,000 కోట్ల వ్యయంతో పీఎం-ఆశా పథకాన్ని 2025-26 వరకు కొనసాగించాలని నిర్ణయించింది. జీవసాంకేతిక విజ్ఞానంలో అధునాతన పరిశోధన, అభివృద్ధిని ప్రోత్సహించేందుకు రూ.9,197 కోట్ల వ్యయంతో బయోటెక్నాలజీ రిసెర్చ్ ఇన్నొవేషన్ అండ్ ఆంత్రప్రెన్యూర్‌షిప్ డెవెలప్‌మెంట్(బయో-రైడ్) పథకాన్ని ప్రారంభించాలని మంత్రివర్గం నిర్ణయించింది. చంద్రయాన్-3 విజయంతో ఉత్సాహంగా ఉన్న ఇస్రో 2040 నాటికి చంద్రుడి పైకి భారతీయ వ్యోమగాములను పంపి, సురక్షితంగా తిరిగి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నది. ఇందుకు అవసరమైన సాంకేతికతలను దేశీయంగానే అభివృద్ధి చేసి, ప్రదర్శించడమే చంద్రయాన్-4 మిషన్ లక్ష్యం. 36 నెలల కాలంలో ఈ మిషన్‌ను పూర్తి చేయాలని ఇస్రో భావిస్తున్నది. ఇందులో భాగంగా ఇస్రో స్వయంగా వ్యోమనౌకను అభివృద్ధి చేసి, ప్రయోగించనున్నది. ఇప్పటికే చంద్రయాన్-3 ద్వారా చంద్రుడిపై సురక్షితంగా ల్యాండ్ అవగలిగే సాంకేతికతను ప్రదర్శించామని, చంద్రయాన్-4 ద్వారా వ్యోమగాములను సురక్షితంగా తిరిగి తీసుకురావడం కీలక లక్ష్యమని ఇస్రో చైర్మన్ సోమ్‌నాథ్ తెలిపారు. భూమికి అతి సమీపంలో ఉండే గ్రహమైన శుక్రుడిపై అన్వేషణ కోసం ఇస్రో శుక్రయాన్-1(వీనస్ ఆర్బిటర్ మిషన్) చేపట్టనుంది. శుక్రగ్రహం సైతం భూమి లాగానే ఏర్పడిందని భావిస్తున్న శాస్త్రవేత్తలకు, ఈ గ్రహంపై భూమికి భిన్నంగా 450 డిగ్రీల సెల్సియస్‌కు పైగా ఉష్ణోగ్రతలు ఎలా నమోదవుతున్నాయో అంతుచిక్కడం లేదు. ఈ నేపథ్యంలో వ్యోమనౌకను శుక్రగ్రహ కక్ష్యలోకి పంపించి, ఈ గ్రహం ఉపరితలం, క్లిష్టమైన వాతావరణ పరిస్థితులపై అధ్యయనం చేయడమే శుక్రయాన్-1 లక్ష్యం. 2028 మార్చిలో ఈ ప్రయోగం చేపట్టాలని ఇస్రో భావిస్తున్నది.

# జమిలి ఎన్నికలకు క్యాబినెట్ ఓకే

(మొదటి పేజీ తరువాయి)

ఈ నేపథ్యంలో ఎన్డీఏ 3.0 సర్కారులోనే జమిలి ఎన్నికలు అమల్లోకి రావొచ్చని రాజకీయ వర్గాల్లో చర్చ మొదలైంది.కోవింద్ కమిటీ సిఫారసులు ఏమిటంటే?జమిలి ఎన్నికలకు 80 శాతం మంది సానుకూలంగా ఉన్నట్టు మా సర్వేలో స్పష్టమైంది. దీంతో దేశంలో ఏకకాల ఎన్నికలను ప్రతిపాదిస్తున్నాం. 1951-1967 మధ్య దేశవ్యాప్తంగా జమిలి ఎన్నికలు జరిగాయి. ఐదేండ్లలో లోక్‌సభకు, అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని 1999లో లా కమిషన్ తన 170వ నివేదికలో సిఫారసు చేసింది.జమిలి ఎన్నికలను రెండు దఫాల్లో ఒకేసారి నిర్వహించాలని 2015లో పార్లమెంటరీ కమిటీ తన 79వ నివేదికలో సిఫారసు చేసింది.పై విషయాలను క్రోడీకరించి.. జమిలి ఎన్నికలను రెండు దఫాల్లో 100 రోజుల ఎడంతో నిర్వహించాలని సిఫారసు చేస్తున్నాం. తొలిదఫాలో లోక్‌సభతో పాటు అన్నిరాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు నిర్వహించాలి.సాధారణ ఎన్నికలు ముగిసిన 100 రోజుల్లోగా పంచాయతీ, మునిసిపాలిటీ వంటి స్థానిక సంస్థల ఎన్నికలను రెండో దఫాలో నిర్వహించాలి.పై అన్ని ఎన్నికలకు కామన్ ఎలక్టోరల్ రోల్‌ను అనుసరించాలి. ఏయే దేశాల్లో ఏక కాల ఎన్నికలు ప్రపంచంలోని 194 దేశాల్లో ప్రస్తుతం పది దేశాల్లో మాత్రమే జమిలి ఎన్నికల విధానం అమల్లో ఉన్నది. అయితే, ఈ అన్ని దేశాల జనాభా.. భారత దేశ జనాభాలో 34 శాతం కూడా లేదు. జమిలి ఎన్నికలు నిర్వహిస్తున్న చాలా వరకు దేశాల్లో అధ్యక్ష తరహా పాలన కొనసాగుతుండటం గమనార్హం.ప్రపంచవ్యాప్తంగా జమిలి ఎన్నికల నిర్వహణ ఇలా..

50వ దశకంలో జమిలి ఎన్నికలు నిర్వహించిన దేశాలు- 60ప్రస్తుతం జమిలి ఎన్నికలు కొనసాగుతున్న దేశాలు 10. ( స్వీడన్, ఇండోనేషియా, దక్షిణాఫ్రికా, జర్మ నీ, స్పెయిన్, హంగరీ, బెల్జియం, స్లొవేనియా,అల్బేనియా, పోలండ్) సిఫారసులు ఇప్పటివి కాదు! జమిలి ఎన్నికల నిర్వహణపై సిఫారసులు, కమిటీల ఏర్పాటు ఈనాటిది కాదు. 1983లో నాటి ఎన్నికల సంఘం చట్టసభలకు ఒకేసారి ఎన్నికలు జరుపాలని ప్రతిపాదించింది. 1999లో లా కమిషన్ ఇదే సూచన చేసింది. 2015లో పార్లమెంటరీ కమిటీ జమిలి ఎన్నికలకు సానుకూలత వ్యక్తం చేసింది. జమిలి ఎన్నికల నిర్వహణకు సంబంధించి 2016 తర్వాత కూడా పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ, లా కమిషన్, నీతిఆయోగ్ పలు కమిటీలుగా ఏర్పడి 'ఒకే దేశం-ఒకే ఎన్నికల'కు అనుకూలంగా నివేదికలు ఇచ్చాయి. ప్రస్తుతం కేంద్రం నిర్ణయించిన కోవింద్ కమిటీ నాలుగవది.

# మెడికల్ కాలేజీలపై కూటమి ప్రభుత్వానికి క్లారిటీ లేదు: విడదల రజిని

ఆలోచనలతో వైఎస్‌జగన్ మెడికల్ 17 మెడికల్ కాలేజీల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. రెండో దశలో ప్రారంభించాల్సిన అయిదు మెడికల్ కాలేజీల పరిస్థితేంటి'అని విడదల రజని ప్రశ్నించారు.

**విడదల రజిని ప్రెస్‌మీట్ ముఖ్యాంశాలు..**

కొత్త మెడికల్ కాలేజీలపై కూటమి ప్రభుత్వం కన్ఫ్యూజన్ క్రియేట్ చేస్తుంది

ఏపిలో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందాలన్న ఉద్దేశంతోనే వైఎస్ జగన్ ప్రభుత్వం మెడికల్ కాలేజీల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. కాలేజీ ఆస్పత్రులతో పేదలకు మెరుగైన, ఉచిత వైద్యసేవలు అందించవచ్చని వైఎస్‌జగన్ భావించారుమెడికల్ కాలేజ్ ఒక్క రాత్రిలో నిర్మాణం కాదువందేళ్ళలో కేవలం 11 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు మాత్రమే ఉన్నాయికేవలం ఐదేళ్ళలో వైఎస్‌జగన్ ఐదు మెడికల్ కాలేజ్ ప్రారంభించి మరో ఐదు కాలేజీల నిర్మాణం ప్రారంభించారుఈ ఏడాది ఐదు మెడికల్ కాలేజీలు అందుబాటులోకి రావాల్సి ఉంది.కూటమి ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవాలి.దేశ చరిత్రలో ఏ రాష్ట్రం కూడా చేయని దుస్సాహసం కూటమి ప్రభుత్వం చేసిందిపులివెందుల కాలేజీకి సీట్ల కేటాయింపు వద్దని ప్రభుత్వం లేఖ రాసిందిపులివెందుల మీద ద్వేషం, రాజకీయ కక్షతోనే ప్రభుత్వం లేఖ రాసింది.వైఎస్‌జగన్ మీద కక్షతోనే విద్యార్థుల జీవితాలను బలి చేస్తున్నారుమూడో ఫేజ్‌లో రావాల్సిన ఏడు మెడికల్ కాలేజీల విషయంలో ప్రభుత్వం ఎటువంటి స్పష్టత ఇవ్వడం లేదుప్రయివేట్‌పబ్లిక్ పార్టనర్ షిప్ లో నిర్వహించేందుకు సిద్ధమయ్యారు.ప్రయివేటు వ్యక్తులకు బదలాయిస్తూ స్కామ్‌కు తెర తీస్తున్నారు. ఫీజుల జీవోలను రద్దు చేస్తామని ఎన్నికల ముందు చెప్పి ఈ రోజు అదే జీవో పేరుతో ఫీజులు కొనసాగిస్తున్నారు.

# హరియాణా ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసిన ఖర్గే

ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే 53 పేజీల మేనిఫెస్టోను విడుదల చేశారు.

ఏడు గ్యారంటీలు ఇవే మహిళా సాధికారత: 18 నుంచి 60 ఏళ్ల వయసున్న మహిళలకు నెలకు రూ.2,00 చొప్పున ఆర్థికసాయం. రూ.500కే గ్యాస్ సిలిండర్ సామాజిక భద్రత: వృద్ధులు, దివ్యాంగులు, వితంతులకు రూ.6,000 పెన్షన్ ? యువతకు: రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ? ఉచితాలు: రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యం, 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్

**పేదలకు:** ప్రతి పేద కుటుంబానికి 100 గజాల స్థలంలో ఇల్లు. ఇందులో రూ.3.5 లక్షల ఖర్చుతో రెండు గదుల ఇళ్లు

**రైతులకు:** పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత

వెనుకబడిన వర్గాలకు: కులగణన చేసి వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి తగు చర్యలు తీసుకోవడం. క్రిమిలేయర్ పరిమితిని రూ.10లక్షలకు పెంపు

**గెలిచాకే సీఎం అభ్యర్థి ఖరారు: ఖర్గే**

హరియాణలో ప్రభుత్వం ఏర్పాటు తర్వాత ఇచ్చిన ఏడు హామీలను అమలు చేస్తామని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. యువతకు ఉపాధి అవకాశాల కల్పనే లక్ష్యంగా రెండు లక్షల ఉద్యోగాలను భర్తీచేస్తామన్నారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని చెప్పారు "దాదాపు 35 లక్షల ఉద్యోగాలను కేంద్ర ప్రభుత్వం భర్తీ చేయకుండా నిలిపివేసింది. బీజేపీ డబుల్ ఇంజన్ ప్రభుత్వం ఒక ఇంజన్ ముందుకు తీసుకెళ్తుంటే మరో ఇంజన్ వెనక్కి లాగుతోంది. మేం మేనిఫెస్టోలో చెప్పిన ఏడు ప్రధాన వాగ్దానాలను అధికారంలోకి రాగానే నెరవేరుస్తాం. తొమ్మిదిన్నరేళ్లలో రాష్ట్రానికి బీజేపీ చేసిన నష్టాన్ని సరిదిద్దటంతోపాటు రాష్ట్రంలో వృద్ధి పథంలో పరుగులు పెట్టించేందుకు 'అభివృద్ధి ఎక్స్‌ప్రెస్ ఇంజన్'జత చేస్తాం"అని ఖర్గే వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో ఘన విజయం సాధించాకే ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటిస్తామని ఖర్గే స్పష్టంచేశారు. మేనిఫెస్టో విడుదల సందర్భంగా హరియాణా మాజీ ముఖ్యమంత్రి భూపేందర్ హుడా సైతం మాట్లాడారు. "నాటి ప్రధాని, దివంగత ఇందిరాగాంధీ హయాంలో 1966లో మా రాష్ట్రం ఏర్పాటైంది. నాటి నుంచి 2014 వరకు రాష్ట్రం అభివృద్ధి చెందింది.

# తక్కువ రకం మద్యం

(మొదటి పేజీ తరువాయి)

వలంటీర్ల వ్యవస్థ కొనసాగింపుపై లోతైన అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారని తెలిపారు. వార్తా పత్రిక కొనుగోలు కోసం వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులకు నెలకు రూ.200 చొప్పున అదనపు ఆర్థిక సాయం అందించేందుకు గత ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని చేసిన ప్రతిపాదనలను కూడా కేబినెట్ ఆమోదించిందని తెలిపారు. 'రాజకీయ లబ్ధి కోసం, ఎవరికో ఆర్థిక లబ్ధి చేకూర్చేందుకు ఇచ్చిన ఈ జీవోల వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి రూ.205 కోట్ల నష్టం వాటిల్లింది. దీనిపై కమిటీ వేసి పూర్తి వివరాలను సేకరించాలని ముఖ్యమంత్రి సూచించారు. భోగాపురం ఎయిర్‌పోర్టుకు అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయంగా నామకరణం చేస్తూ అసెంబ్లీ ఉభయ సభల ముందుంచే తీర్మానం, కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయడానికి చేసిన ప్రతిపాదనను మంత్రిమండలి ఆమోదించింది' అని చెప్పారు. పోలవరం కొత్త డయాఫ్రం వాల్ పనులు మేఘా ఇంజనీరింగ్ సంస్థకే అప్పగించేందుకు ఆమోదం.ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో చిన్నారులకు ఆరోగ్య పరీక్షలు.తీవ్ర గుండెపోటు... ఎస్టీ-ఎలివేషన్ మయోకార్డియల్ ఇన్‌ఫార్క్షన్ (స్టెమీ) వస్తే అందించాల్సిన ప్రాథమిక అత్యవసర చికిత్సలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయం. కమ్యూనిటీ స్థాయిలో సమగ్ర క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు.కేంద్రం ఆధ్వర్యంలోని క్రెడిట్ గ్యారెంటీ ఫండ్ స్కీం కింద అందే లబ్ధిని రాష్ట్రంలోని సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమలకు అందజేసి వాటిని అభివృద్ధి ప?థంలో నడిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రస్తుత 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.100 కోట్లుతో కార్పస్ ఏర్పాటు. ఈ క్రెడిట్ గ్యారెంటీ ఫండ్ స్కీం ద్వారా సుమారు 35 వేల కొత్త గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టులకు ప్రయోజనం.ప్రతి ఇంటా ఒక ఎంఎస్ఎంఈ ఔత్సాహిక పారిశ్రామికవేత్తను తయారుచేయాలన్న ఆకాంక్ష నెరవేరేందుకు ఆయా పరిశ్రమలకు 50 ఎకరాల కంటే తక్కువ భూములు కేటాయించేందుకు ఆమోదం.మాజీ సైనికులు, యుద్ధ వికలాంగ సైనికులు, యుద్ధ వితంతువులు, మాజీ సైనిక వితంతువులు.. వారిపై ఆధారపడిన వారి స్వయం సమృద్ధి, సహాయ పునరావాసం కోసం సొంత పీడీఎఫ్ ఖాతా నుంచి రూ.3 కోట్ల కార్పస్ నిధితో ఆంధ్రప్రదేశ్ ఎక్స్ సర్వీసమెన్ కార్పొరేషన్ లిమిటెడ్ ఏర్పాటుకు రాష్ట్ర మంత్రిమండలి ప్రతిపాదన. ఈ కార్పస్ నిధిని రూ.10 కోట్లకు పెంచుతూ ముఖ్యమంత్రి ఆమోదం.అమరావతిలో కృత్రిమ మేధ (ఏఐ) విశ్వవిద్యాలయం, స్కిల్లింగ్ అకాడమీని ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్న ఎస్ఆర్ఎం యూనివర్సిటీని.. యూజీసీ నిబంధనల ప్రకారం డీమ్డ్ టు బీ యూనివర్సిటీగా మార్పు చేసేందుకు అవసరమైన నిరభ్యంతర పత్రాన్ని (ఎన్‌వోసీ) ప్రభుత్వపరంగా జారీచేసేందుకు ఆమోదం.రాష్ట్రంలోని బీసీలకు చట్టసభల్లో సమానమైన ప్రాతినిధ్యాన్ని కల్పించాలనే లక్ష్యంతో వారికి 33 శాతం రిజర్వేషన్ కల్పించే ప్రతిపాదనలను కేంద్రం ఆమోదానికి పంపాలని నిర్ణయం.సహకార సంఘాల పనితీరు మెరుగుపరిచేందుకు ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టం 1964లో క్లాజ్(ఐ-1)ను తొలగించి సెక్షన్ 2లో క్లాజ్(ఎన్-ఐ)ను చేర్చే చట్ట సవరణ ప్రతిపాదనకు ఆమోదం. అలాగే సెక్షన్ 21ఏ లోని సబ్‌సెక్షన్ (1ఏ)ని తొలగించడంతో పాటు 115-ఈ సవరణకు సంబంధించిన ముసాయిదా బిల్లుకూ ఆమోదం.గత ప్రభుత్వం ఏర్పాటుచేసిన రైతు భరోసా కేంద్రాల పేరును రైతు సేవా కేంద్రంగా మార్చుతూ ఇప్పటికే జారీచేసిన జీవోకు ధ్రువీకరణ.అక్టోబరు మొదటి వారం నుంచి నూతన మద్యం పాలసీ అమలు.

# పరిశ్రమలకు విద్యుత్ చార్జీల 'హైటెన్షన్'!

హైదరాబాద్: రాష్ట్రంలో హైటెన్షన్ (హెచ్‌టీ) కేటగిరీ వినియోగదారులకు విద్యుత్ బిల్లులు షాక్ కొట్టనున్నాయి. విద్యుత్ చార్జీలతోపాటు ఫిక్స్‌డ్ చార్జీలు కూడా పెరగబోతున్నాయి. లోటెన్షన్ (ఎల్టీ) కేటగిరీలో కూడా నెలకు 300 యూనిట్లకుపైగా వినియోగించేవారికీ ఫిక్స్‌డ్ చార్జీ (డిమాండ్ చార్జీ)లు వాతపెట్టబోతున్నాయి.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024%-%25)లో రాష్ట్రంలో రూ.1,200 కోట్ల మేర విద్యుత్ చార్జీల పెంపునకు అనుమతి కోరుతూ.. దక్షిణ/ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు (టీజీఎస్పీడీసీఎల్/టీజీఎన్పీడీసీఎల్) బుధవారంరాత్రి రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్సీ) అనుమతి కోరాయి. ఈ మేరకు వార్షిక ఆదాయ అవసరాల నివేదిక, కొత్త టారిఫ్ ప్రతిపాదనలను సమర్పించాయి. హెచ్‌టీ కేటగిరీకి చార్జీల పెంపుతో రూ.700 కోట్లు, ఫిక్స్‌డ్ చార్జీల పెంపుతో రూ.100 కోట్లు కలిపి రూ.800 కోట్లు భారం పడనుంది. మరో రూ.400 కోట్లను ఎల్టీ వినియోగదారులకు ఫిక్స్‌డ్ చార్జీల పెంపు ద్వారా రాబట్టుకుంటామని డిస్కంలు ప్రతిపాదనల్లో పేర్కొన్నారు. దీనిపై ఈఆర్సీ త్వరలో బహిరంగ విచారణ, ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించి కొత్త టారిఫ్ ఉత్తర్వులను జారీ చేస్తుంది. నవంబర్ 1 నుంచి పెరిగిన చార్జీలు అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. హెచ్‌టీలో ఏకరూప చార్జీలతో.. ప్రస్తుతం హైటెన్షన్ (హెచ్‌టీ) కేటగిరీలో 11 కేవీ, 33 కేవీ, 132 కేవీ/ఆపై సామర్థ్యం పేరిట మూడు ఉప కేటగిరీల విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. మూడింటికి వేర్వేరు చార్జీలను విధిస్తున్నారు. ఇందులో 132 కేవీ చార్జీలు తక్కువగా, 33 కేవీ చార్జీలు కొంత తక్కువగా ఉండగా.. వీటికంటే 11 కేవీ చార్జీలు ఎక్కువగా ఇకపై అన్నింటికీ 11 కేవీతో సమానంగా.. ఎక్కువ చార్జీలను వసూలు చేయనున్నారు. అంటే 33కేవీ చార్జీలు ఒక్కో యూనిట్‌పై 50పైసల చొప్పున, 132కేవీ/ఆపై కనెక్షన్ల చార్జీలు రూపాయి చొప్పున పెరగనున్నాయి. హెచ్‌టీ కేటగిరీలోకి సాధారణ పరిశ్రమలు, లైట్స్ అండ్ ఫ్యాన్స్, కోళ్ల ఫారాలు, సీజనల్ పరిశ్రమలు, ఫెర్రో అల్లాయ్ యూనిట్లు, ఇతరులు, విమానాశ్రయాలు, రైల్వేస్టేషన్లు, బస్ స్టేషన్లు, తాత్కాలిక సరఫరా వంటి వినియోగదారులు వస్తారు. ఎల్‌టీ కేటగిరీలోని గృహ కనెక్షన్లకు లోడ్ సామర్థ్యం (కాంట్రాక్టెడ్ లోడ్) ఆధారంగా ప్రతి కిలోవాట్ (కేడబ్ల్యూ)కు రూ.10 చొప్పున ప్రస్తుతం ఫిక్స్‌డ్ చార్జీలను విధిస్తున్నారు. ఇకపై నెలలో విద్యుత్ వినియోగం 300 యూనిట్లకు మించితే వారి ఫిక్స్‌డ్ చార్జీలను కిలోవాట్‌కు రూ.10కి బదులు రూ.50 చొప్పున వసూలు చేస్తారు.

# అంగన్వాడీ వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్రలు మానుకోవాలి

### సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య

నల్లగొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి...ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేస్తూ వరంగల్ జిల్లా గీసుకొండ మండలం ఆర్జాతండాలోని మూడవ తరగతి వరకు పూర్వ ప్రాథమిక విద్యను ప్రారంభించే నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బుధవారం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) నల్గొండ ప్రాజెక్ట్ కమిటీ ఆధ్వర్యంలో సిడిపిఓ కార్యాలయంలోని జూనియర్ అసిస్టెంట్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్యవస్థలో మార్పులు చేస్తామని, అంగన్వాడీ కేంద్రాలను ప్లే స్కూల్స్ గా మారుస్తామని, మూడవ తరగతి వరకు అంగన్వాడీ కేంద్రాలలో విద్యాబోధన ఉంటుందని, ప్రతి సెంటర్ కు ఒక టీచర్ ను నియమిస్తామని 2024 జులై 19న హైదరాబాదు సచివాలయంలో విద్యావేత్తలు, విశ్రాంతి అధికారులతో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ నిర్ణయం ఐసిడిఎస్ కు నష్టమని, అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ ఉపాధి ప్రశ్నార్థకమవుతుందని ఇది నూతన జాతీయ విద్యా విధానం చట్టం అమల్లో భాగమని ఈ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని జూలై 21న యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి వినతిపత్రం ద్వారా తెలియజేశారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఐసిడిఎస్ అంటే కేవలం విద్య మాత్రమే అని భావించడం సరికాదని అన్నారు. ఐసిడిఎస్ అంటే మాతా శిశు మరణాలను, పోషకాహార లోపాన్ని తగ్గించడం, స్కూలు మానివేసే పిల్లల సంఖ్యను తగ్గించడం లక్ష్యమని గుర్తు చేశారు.



ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఐసిడిఎస్ బాధ్యతలు నుండి పూర్తిగా తప్పుకొని ప్రైవేటీకరణ చేస్తూ 2020లో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని దేశంతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ వ్యతిరేకిస్తున్నారని అన్నారు. గర్భిణీ ,బాలింతలు ,చిన్న పిల్లలు, కౌమార బాలికలకు నష్టం కలిగించే ఈ విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ ) నలగొండ ప్రాజెక్టు అధ్యక్షురాలు పి సరిత కార్యదర్శి కే.సముద్రమ్మ ఉపాధ్యక్షురాలు పాదూరి లక్ష్మి, రాజేశ్వరి,అరుణ జ్యోతి, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సలివోజు సైదాచారి పాల్గొన్నారు

## నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం



మిర్యాలగూడ , సెప్టెంబర్ 18:- (వార్త మిర్రర్) నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నదని బిఆర్ఎస్ జిల్లా నాయకులు తిరందాసు విష్ణు ఆరోపించారు. బుధవారం విలేఖరులతో మాట్లాడుతూ వంట నూనెల తో పాటు పప్పు దినుసుల రేట్లు పెరిగి సామాన్య ప్రజలకు చుక్కలు చూపిస్తున్నాయన్నారు. దళారుల ఆగడాలను అరికట్టి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. ధరలు నియంత్రించడానికి కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు.



## అవంతిపురం ఎస్సి కాలనీ గణేష్ ఉత్సవాల అన్నప్రసాద వితరణలో తహసీల్దార్ హరిబాబు

మిర్యాలగూడ , సెప్టెంబర్ 18:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం అవంతిపురం ఎస్సి కాలనీలోని వినాయక మండపం వద్ద బుధవారం అంబేద్కర్ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథి మిర్యాలగూడ తహసిల్దార్ గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాద కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్ఐ సత్యనారాయణ, మాజీ సర్పంచ్ చిమట పద్మ మదార్, మాజీ ఎంపిటిసి పర్వతం లింగయ్య, శివాజీ చత్రపతి యూత్ కమిటీ సభ్యులు సుధీర్ బాబు, పద్మ, వీరయ్య, రవి, గువ్వ సైదులు, రవి, అజ్జు, గ్రామ పెద్దలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ముచ్చర్ల జనార్దన్ రెడ్డి

కల్వకుర్తి ఊర్కొండ సెప్టెంబర్ 18 వార్త మిర్రర్ ప్రతినిధి:- ఊర్కొండ మండలం లోని మాదారం గ్రామంలో ఇంద్రకంటి స్వామి మల్లయ్య అనారోగ్యంతో బాధపడుతున్న ఆకస్మితంగా గుండెపోటుతో మరణించడం జరిగింది.విషయాన్ని స్థానిక బిజెపి నాయకుల ద్వారా తెలుసుకున్న నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ ముచ్చర్ల జనార్దన్ రెడ్డి,బిజెపి రాష్ట్ర నాయకులు తెలుసుకొని తక్షణమే ఆర్థిక సహాయంగా రూ"5000 రూపాయలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా వారి ఆత్మ శాంతిచేకూర్చాలని కోరుకుంటు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గ్రామస్తులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## పొన్న కవిత శేఖర్ దంపతులు వినాయకుని లడ్డు కైవసం

### - ఓం గణపతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు

స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ సెప్టెంబర్ 18 (వార్త మిర్రర్) స్టేషన్ఘన్పూర్ మండల కేంద్రంలోని రజక వాడలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి ఓం గణపతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆఖరి రోజున నరేష్ అయ్య ఆధ్వర్యంలో వినాయక పూజ నిర్వహించారు. ఈ సంవత్సరం గణేష్ లడ్డు ప్రసాదం వేలం పాటలో రజక సంఘం నాయకుడు పొన్న శేఖర్ కవిత దంపతులు లడ్డును కైవసం చేసుకున్నారు. అనంతరం ఉట్టి కొట్టి గణనాథుని ఘనంగా ఊరేగించి నిమజ్జనం చేశారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పొన్న ప్రశాంత్, పొన్న గౌతమ్, పూజారి శ్రీకాంత్, గొడుగు శివ, నంగునూరి విష్ణువర్ధన్, గట్టు వినయ్, పొన్న గణేష్, పొన్న వెంకటేష్, పొన్న కరాటే శివ, రెడ్డి మిస్ రాజు, శివ, నంగునూరి విగ్నేష్ , పూజారి బబ్బి, శివ, పొన్న మధు కుమార్ ,పొన్న శ్రీధర్ ( బెజ్జర్ పెయింట్స్ ), మచ్చ శ్రీనివాస్, పొన్న సత్యనారాయణ, గట్టు మొగిలి, పొన్న నవదీప్, పొన్న నాని, కమిటీ సభ్యులు కాలనీ ముఖ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.




## టాస్క్ సి.ఓ.ఓ.గా బాధ్యతలు స్వీకరించిన..సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

కల్వకుర్తి సెప్టెంబర్ 18 వార్త మిర్రర్ ప్రతినిధి:- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు,ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి టాస్క్ తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ గా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారిని నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా బుధవారం నాడు టాస్క్ కార్యాలయంలో టాస్క్ సి.ఇ.ఓ. శ్రీకాంత్ సిన్హా గారి చేతుల మీదుగా కల్వకుర్తి నియోజకవర్గ అభిమానుల,కార్యకర్తల సమక్షంలో టాస్క్ సి.ఓ.ఓ.గా బాధ్యతలు స్వీకరించడం జరిగింది.ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ మన తెలంగాణ ప్రభుత్వం మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మరియు ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు గారికి కృతజ్ఞతలు తెలుపుతూ నా మీద నమ్మకంతో అప్పగించిన టాస్క్ సి.ఓ.ఓ.బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూమన రాష్ట్ర వ్యాప్తంగా మరియు ముఖ్యంగా కల్వకుర్తి నియోజకవర్గ ప్రాంతానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నా వంతుగా నేను నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాల కల్పనకు కృషి చేస్తానని తన కోసం వచ్చిన ప్రతి ఒక్క కార్యకర్తకు, అభిమానులకు, శ్రేయోభిలాశులకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోఐక్యత ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణా రెడ్డి తో పాటు కల్వకుర్తి నియోజకవర్గ నాయకులు ,కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ధర్మ సమాజ్ పార్టీ మండల కన్వీనర్ గా జొన్నలగడ్డ నరేష్

త్రిపురారం సెప్టెంబర్ 18 వార్త మిర్రర్ :

ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తలారి రాంబాబు ఆధ్వర్యం లో బుధవారం నాడు త్రిపురారం మండల కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ధర్మ సమాజ్ పార్టీ మండల కన్వీనర్ గా జొన్నలగడ్డ నరేష్ కో కన్వీనర్స్ గా అన్నెపాక శ్రీకాంత్ బొల్లెంపల్లి నాగరాజ్ కోశాధికారిగా బొల్లెంపల్లి వెంకట్ కమిటీ సభ్యులు గా భాషిపాక శేఖర్ ను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి తలారి రాంబాబు నల్గొండ జిల్లా కన్వీనర్ పొట్టేపాక శ్రీనివాస్ కో కన్వీనర్ వంగాల సతీష్ గౌడ్ మరియు నూతన మండల కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.



## కాంగ్రెస్ హయాంలో పేదలకు అన్యాయం జరగదు: కె ఎల్ ఆర్

### - పేదలకు ఇచ్చిన ఇంటి జాగాలను క్రమబద్ధీకరణ చేస్తాం

వార్త మిర్రర్ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 18 : నిరుపేదలకు నాడు ఇందిరమ్మ హయాంలో ఇచ్చిన ఇళ్ల స్థలాలకు తప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వంలో న్యాయం చేస్తామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. మీర్పేట్ కార్పొరేషన్ జిల్లెలగూడ స్థానికులు కేఎల్ఆర్ తో తుక్కుగూడ కార్యాలయంలో భేటీ అయ్యారు. జిల్లెలగూడ గ్రామపంచాయతీగా ఉన్నప్పుడు 1986లో ఇంటి జాగాలు ఇచ్చారని... నాటి భూమి కోర్టు పరిధిలో ఉండటం వల్ల పోజిషన్ ఇవ్వలేదని కేఎల్ఆర్ దృష్టికి తెచ్చారు.గత పాలకుల చుట్టూ తిరిగినా.. న్యాయం జరగలేదని వాపోయారు. సమస్యపై స్పందించిన కే. లక్ష్మారెడ్డి... తప్పకుండా కోర్టు కేసు పూర్వాపరాలు పరిశీలించి.. న్యాయ నిపుణులతో చర్చించి పేదలను ఆదుకుంటామన్నారు.అవసరమైతే కోర్టు కేసులకు అయ్యే ఖర్చును భరిస్తానని కేఎల్ఆర్ చెప్పారు. ప్రస్తుత ఇందిరమ్మ రాజ్యంలో ఎవరికీ అన్యాయం జరగదని భరోసా ఇచ్చారు కిచ్చెన్న.ఈ కార్యక్రమంలో మీర్పేట్ ప్రజాప్రతి నిధులు భాస్కర్ రెడ్డి, రామచంద్రా, మదన్ పాల్ రెడ్డి సహా పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




## డివైడర్ నిర్మాణం పనులను పరిశీలించిన కార్పొరేటర్ సుజాత నాయక్

ఎల్బీనగర్,18 సెప్టెంబర్ డివైడర్ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ట్రాఫిక్ సమస్య కలగకుండా పనులు చేపట్టాలని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ కోరారు. సాగర్ రింగ్ రోడ్ నుంచి బొబ్బిలి దామోదర్ రెడ్డి గార్డెన్ సర్కిల్ వరకు సాగర్ రింగ్ రోడ్డు నుంచి టీకేఆర్ కాలేజ్ కమాన్ వరకు నిర్మిస్తున్న డివైడర్ నిర్మాణ పనులను కార్పొరేటర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోటి 80 లక్షలతో డివైడర్ నిర్మాణ పనులను చేపడుతున్నట్లు తెలిపారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చేయడంతో పాటు ట్రాఫిక్ సమస్య రాకుండా పనులు చేపట్టాలన్నారు. నాణ్యత ప్రమాణాలతో పనులు చేపట్టాలని ఆమె కోరారు. సాగర్ రింగ్ రోడ్డు ఫ్లై ఓవర్ కింద కోటి 80 లక్షలతో వివిధ క్రీడలకు సంబంధించిన పనులకు నిధులు మంజూరుసాగర్ రింగ్ రోడ్డు జంక్షన్ లలో కోటి 80 లక్షలతో షటిల్ కోర్ట్ ఓపెన్ జిమ్ నెట్ క్రికెట్ వాలీబాల్ ఆడుటకు మరియు ఉద్యానవనం నిర్మాణం చేపట్టేందుకు నిధులు మంజూరైనట్లు కార్పొరేటర్ సుజాత నాయక్ తెలిపారు. అట్టి అభివృద్ధి పనులను త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపి కోటి లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ మల్లికార్జున గౌడ్, వర్క్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, బిక్కు నాయక్, స్థానిక కాంగ్రెస్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం

మిర్యాలగూడ సెప్టెంబర్ 18-: (వార్త మిర్రర్) పోషణమాసం కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో సీడీపీఓ ఆర్.మమత ఆధ్వర్యంలో బండమీదగూడెం సెక్టార్ పరిధిలోని కాల్వపల్లి అంగన్వాడీ కేంద్రంలో పోషణమాసం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా బుధవారం షెడ్యూల్ ప్రకారంగా 6 నెలల 6 రోజులు నిండిన పిల్లలకు అన్న ప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించి వయసుకు తగిన ఆహారాన్ని పరిచయం చేస్తూ ఆహార పరిమాణం, వయసుకు తగినవిధంగా ఆహారం రోజుకు ఎన్నీ సార్లు పెట్టాలి, వయసు నిర్దిష్ట ఆహార ప్రదర్శనపై కుటుంబాలకు అవగాహనా కల్పించారు. ఆహార పరిమాణం, నాణ్యత, ఫ్రీక్వెన్సీ ఆహార వైవిధ్యంపై ఆహారప్రదర్శన నిర్వహించి అవగాహన కల్పిం చారు. గర్భిణి, బాలింతలకు 1,000 రోజుల సంరక్షణ ప్రాముఖ్యతా, పౌష్టికాహారం, ఆరోగ్యం, శుభ్రతలపై, అవగాహనా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ హేమదేవి అంగన్వాడీ టీచర్లు ఇంద్రపల్లి సైదమ్మ, అహ్మది బేగం, పంచాయతీ కార్యదర్శి, స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఆశ కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## ఎమ్మార్వో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

వార్త మిర్రర్ మల్లాపూర్ సెప్టెంబర్ 18 :

మల్లాపూర్ మండల తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్.ఈ సందర్భంగా మండల తహశీల్దార్ కార్యాలయాన్ని సంబంధించిన , రికార్డ్స్ సరిగ్గా నమోదు ఉన్నాయా లేదా అని పరిశీలించారు. అనంతరం ధరణి సమస్యలు, దరఖాస్తులను పరిశీలించారు.ఎమ్మార్వో ఆఫీసు కు వచ్చే అన్ని ఫిర్యాదు లను స్వతరమే పరిష్కరించాలని అన్నారు. అధికారులుఅందరు సమయపాలన పాటించాలని సూచించారు. ఆఫీస్ పరిసరాలు శుభ్రంగా ఉంచాలని చెప్పారు .కలెక్టర్ వెంట జగిత్యాల ఆర్డీఓ శ్రీనివాస్ ,ఎమ్మార్వో ఎల్ వీర్ సింగ్, ఏంపిఓ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన.. "డిఎన్ఆర్"

కల్వకుర్తి ఊర్కొండ సెప్టెంబర్ 18 వార్త మిర్రర్ ప్రతినిధి:-ఊర్కొండ మండలంలోని మాధారం గ్రామానికి చెందిన ఇంద్రకంటి స్వామి మల్లయ్య అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందడం జరిగింది.విషయాన్ని తెలుసుకున్న వెంటనే మాజీ సర్పంచ్,కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి కుటుంబాలకి తక్షణమే ఆర్థిక సహాయంగా కాంగ్రెస్ నాయకుల ద్వారా రూ"5000 అందజేశారు.వారికి భవిష్యత్తు లో అని రకాలుగా అండగా ఉంటానని భరోసాని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువసేన సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## 2 విడత దళిత బంధు నిధులు లబ్ధిదారుల ఖాతాలో జమ చేయాలి

మంగపేట, సెప్టెంబర్18, వార్త మిర్రర్,నిధులు లబ్ధిదారుల ఖాతాలో జమ చేయుటకు జిల్లా మంత్రివర్యులు సీతక్క చొరవ చూపాలిమధిర నియోజకవర్గంలోని చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో టండో విడత దళిత బంధు లబ్ధిదారులకు నిన్న డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రెండో విడత దళిత బంధు ను మంజూరు నిధులు 847 మంది లబ్ధిదారులకు సుమారు 15 కోట్ల 54 లక్షల 32 వేల ఆరు వందల ఇరవై విలువైన మంజూరు పత్రాలను అందజేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అదేవిధంగా ములుగు నియోజకవర్గంలో రెండో విడతలో దళిత బంధు పథకానికి ఎంపికైన లబ్ధిదారులకు గత ప్రభుత్వం 26 కోట్ల 49 లక్షలు నిధులు లబ్ధిదారులకు ఒక్కొక్కరికి మూడు లక్షల చొప్పున గౌరవ జిల్లా కలెక్టర్ ఖాతాలో జమ చేయడం జరిగింది కానీ ఎన్నికల కోడ్ రావడం కారణంగా అట్టి నిధుల పంపిణీ జరగడంలో జాప్యం జరిగింది ఎన్నికల కోడ్ కారణంగా నిధులను లబ్ధిదారుల ఖాతాలో జమ జమ చేయలేదు కావున ములుగు జిల్లా మంత్రివర్యులు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు పెద్దలు సీతక్క లబ్ధిదారుల బాధలను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి గౌరవ జిల్లా కలెక్టర్ ఖాతాలో ఉన్న నిధులను లబ్ధిదారుల ఖాతాలో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాల్సిందిగా మంగపేట దళిత బంధు లబ్ధిదారుల తరఫున మంత్రి ని కోరుతున్నాం ఈ కార్యక్రమంలో దళిత బంధు లబ్ధిదారులు . బియ్యం శ్రీను కర్రీ శ్యాంబాబురాజమల్ల సుకుమార్ కర్రీ శ్రీనులకమల్ల వెంకట కృష్ణ బూరుగుల ఉప్పాలయ్య మంచాల రవికిషోర్ కోలుకుల దేవేందర్ ఇల్లేందుల సమ్మయ్య యలమదాసరి నరేష్జానపట్ల జయరాజ్ కర్రీ రామ్మోహన్ కూకట్ల శ్రీను గంధం నర్సింహారావు దొడ్ల భాస్కర్ దూలగొండ సాంబశివరావు దొడ్డ ప్రశాంత్ బిలపాటి రాజుగండి ధర్మ దుర్గం ఏకాంతం ముగల రాము గడ్డం కేదారి జాడి నర్సింహారావు నిట్ట దామోదర్ నైనారపు చిరంజీవి గంధం కిషోర్ తడికల సతీష్

## హాస్టల్ లో ఉండటం ఇష్టం లేక



వార్త మిర్రర్ ప్రతినిధి ,మహేశ్వరం సెప్టెంబర్ 18 : హాస్టల్ లో ఉండటం ఇష్టం లేక విద్యార్థి ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. హైదారాబాద్ సంతోష్ నగర్ కు చెందిన సిద్దు మహేశ్వరం గేటు వద్ద మహాత్మాజ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ హాస్టల్ లో ఇంటర్మీడియట్ బైపీసీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. బుధవారం సిద్దు హాస్టల్ మొదటి అంతస్తు పై నుండి దూకడంతో తీవ్ర గాయాలయ్యాయి.వెంటనే గమనించిన హాస్టల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు చికిత్స నిమిత్తం నగరంలో ఓ ఆస్పత్రికి తరలించారు.హాస్టల్ లో ఉండడం సిద్దుకు ఇష్టం లేక, కుటుంబ సభ్యులు బలవంతంగా హాస్టల్ లో చేర్పించడంతో సిద్దు ఆత్మహత్య చేసుకోవాలని భావించినట్టు తెలిసింది. ప్రస్తుతం ప్రాణాపాయం నుంచి బయటపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. మహేశ్వరం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## వేములవాడ ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా పుస్తకాల పంపిణీ.

వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 18 :ప్రభుత్వం విప్, వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అది శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా మేడిపల్లి మండలంలోని పోరుమల్ల గ్రామంలో జడ్పీహెచ్ హై స్కూల్ విద్యార్థులకు పోరుమల్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిసి సెల్ మండల అధ్యక్షుడు మాదం వినోద్, మజీద్, అని రెడ్డి తరుపతి, పెద్ద రెడ్డి ప్రణయ్, ప్రదీప్, జంగ రాజన్న, బషీర్, ఐలవేణి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జనానికి తరలి వెళ్ళిన లాలాపేట్ వినోబా నగర్ వెల్ఫేర్ కమిటీ గణనాథుడు



సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 18... లాలాపేట్ వినోబా నగర్ వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఘననాథుడు నిమజ్జనానికి తరలి వెళ్లారు. గణనాథుని ఏసిపి జైపాల్ రెడ్డి ఎస్సై నాగరాజు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా మండప నిర్వాహకులు వారిని ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వినోబా నగర్ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు స్వామి కార్యదర్శి పరమేష్ కోశాధికారి బి దేవి ప్రసాద్ సంయుక్త కార్యదర్శులు జి. అశోక్, ఆర్ వికాస్, ఉపాధ్యక్షులు మిట్టపల్లి రాజు, బి.ఆర్ కిరణ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సాయిబాబా, టి. శ్రీధర్, వై. వినోద్, మహేష్, ప్రదీప్ కుమార్ తో పాటు పలువురు బస్తీ వాసులు పాల్గొన్నారు.



## మైనార్టీ గురుకుల పాఠశాల సిబ్బంది నిర్లక్ష్యం ముగ్గురు విద్యార్థులు మిస్సింగ్

### ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు

దేవరకొండ సెప్టెంబర్ 18 వార్త మిర్రర్ :దేవరకొండ మండలం కొండ భీమనపల్లి గ్రామ పరిధిలోని తెలంగాణ మైనార్టీ సంక్షేమ గురుకుల పాఠశాల నుండి ఈనెల 17 వ తేదీ మంగళవారం నాడు ఉదయం 8 గంటల సమయంలో పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు షేక్ తౌఫిక్ ఉమార్, ముజీబ్, అబ్దుల్ రెహమాన్ అనే విద్యార్థులు పాఠశాలలో ప్రిన్సిపల్ కు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా పాఠశాల నుండి వెళ్లిపోయారు. పాఠశాల యొక్క భద్రత వైఫల్యం వలన విద్యార్థులు వెళ్లడం జరిగిందని వెంటనే వారిని వెతికి తల్లిదండ్రుల వద్దకు చేర్చాలని విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న సిబ్బందిపై ఇన్చార్జి ప్రిన్సిపల్ పైన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు అన్నారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ సహాయ కార్యదర్శి ఎనిమల సాయి , పల్లె కిరణ్, అనిల్ తదితరులు ఉన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**- సిబ్బంది కొరత, అవసరాలు దశలవారీగా తీరుస్తాం.**

**- కలెక్టర్ జితేష్ వీ పాటిల్**



భద్రాచలం : సెప్టెంబర్ 18,వార్తమిర్రర్, ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు వారితో మర్యాద పూర్వకంగా మెలగాలని కలెక్టర్ జితేష్ వీ పాటిల్ అన్నారు. బుధవారం ఆయన ఏరియా ఆస్పత్రికిని సందర్శించి వార్డుల్లో కలియ తిరిగారు. అనంతరం సిబ్బందితో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో మాట్లాడుతూ ఏజెన్సీ కేంద్రమైన భద్రాచలంలో ఉన్న ఏరియాఆస్పత్రికి మూడు రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున రోగులు వస్తుంటారని, వారికి సకాలంలో వైద్య సేవలు అందించాలని తెలిపారు. వైద్యులంటే దేవుళ్ల తో సమానం అని, రోగుల పట్ల నిర్లక్ష్య దోరణి ప్రదర్శించకుండా స్నేహపూర్వకంగా, మర్యాదగా మెలగాలని చెప్పారు. ఈ సందర్భంగా సిబ్బంది కొరత, తదితరలాపై ఆస్పత్రి సూపరింటెండెంట్ డా. రామకృష్ణ అడగా, ఇప్పటికే ఇద్దరు గైనకాలజిస్టులు, మత్తు డాక్టర్ ను నియమించామని, మరి కొంతమంది వైద్యులతో పాటు సిబ్బంది కొరత ఉన్నందున దశలవారీగా నియమిస్తామని చెప్పారు. వీటితో పాటు ఇతర అవసరాలు కూడా తన దృష్టిలో ఉన్నాయని, వాటిపై కూడా దృష్టి సారించి త్వరలోనే వాటి ఏర్పాటు కృషి చేయనున్నట్లు చెప్పారు. అంతకుముందు బూర్గంపాడు లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను సందర్శించి హెల్త్ సెంటర్లో ఉన్న రోగులను పరీక్షించి అందుచున్న వైద్య సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణం ప్రభావం వలన డెంగు మలేరియా విష జ్వరాలు ప్రగులుతున్నందున హెల్త్ సెంటర్లో సరిపడా మందులు అందుబాటులో ఉంచుకోవాలని, పనిచేస్తున్న సిబ్బంది 24 గంటలు రోగులకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని అన్నారు. ఐటీసీ వారు నిర్మించిన టాయిలెట్లను రోగుల కోసం వినియోగించుకోవాలని, హెల్త్ సెంటర్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వర్షపు నీరు నిలువ ఉండకుండా చూడాలని, పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటం వలన పాములు తేళ్లు సంచరిస్తూ ఉంటాయని అందుకు వైద్య సిబ్బంది ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే పాములు తేళ్లకు సంబంధించిన మందులు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. రోజు రోజుకి ఓపి పెరుగుతున్నందున తప్పనిసరిగా రోగుల యొక్క వివరాలు ఓపి రిజిస్టర్లు నమోదు చేయాలని, జ్వరాల తీవ్రతను బట్టి రోగులకు రక్త పరీక్షలు నిర్వహించి టెస్టింగ్ పంపించాలని, డెంగ్యూ మలేరియా వ్యాధి నిర్ధారణ అయితే ఆ రోగి యొక్క వివరాలు తెలుసుకొని ఆ గ్రామంలోని ప్రజలకు తప్పనిసరిగా మెడికల్ క్యాంపు పెట్టి రక్త పరీక్షలు చేసి సరిపడా మందులు అందజేయాలని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో పనిచేస్తున్న సిబ్బంది యొక్క పనితీరు చాలా బాగుందని, ఇదే విధంగా సమయపాలన పాటించి రోగులకు సరైన వైద్యం అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వైద్య శాఖ సమన్వయ అధికారి రవిబాబు, బూర్గంపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పర్యవేక్షకుడు ముక్తేశ్వరరావు , వైద్యులు, సిబ్బంది తదితరులున్నారు.

## లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు ఎం.పీ రాహుల్ గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన... మహారాష్ట్ర లోని శివసేన ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్

**నిరసనగా రాష్ట్ర యువజన నాయకులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో గైక్వాడ్ దిష్టిబొమ్మ దహనం**

రంగారెడ్డి జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి.

లోక్సభ ప్రతిపక్ష నాయకులు ఎంపీ రాహుల్ గాంధీ పై శివసేన ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ చేసిన అనుచిత వ్యాఖ్య ( రాహుల్ గాంధీ నాలుక కట్ చేసి తీసుకువస్తే 11 లక్షల రూపాయలు రివార్డ్ ఇస్తా) లకు నిరసన గా రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఎల్. బి నగర్ రింగ్గు రోడ్డు చౌరస్తా రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద సంజయ్ గైక్వాడ్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా జక్కిడి శివ చరణ్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ దేశం లో రిజర్వేషన్లు లేకుండా చెయ్యాలి అని చూస్తున్న, బిజెపి మరియు వాటి కూటమి పార్టీలు ఇప్పుడు కావాలని రాహుల్ గాంధీ అమెరికా పర్యటనలో చేసిన వాక్యాలను వక్రీకరించి బీజేపీ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన అన్నారు.రాహుల్ గాంధీ భారతదేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 50% కన్నా రిజర్వేషన్ లు ఎక్కువ ఇస్తామని చెప్పారు అని,రాహుల్ గాంధీ చేసిన వాక్యాలను ఇతర పార్టీ వాళ్ళు కావాలని తప్పుగా వక్రీకరించి చూపిస్తున్నారు అని అన్నారు.కానీ బిజెపి మిత్రపక్షం అయన మహారాష్ట్ర శివసేన ఎమ్మెల్యే గైక్వాడ్ ని అడ్డం పెట్టుకొని కావాలని రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను ప్రజలకు తప్పుదోవ పట్టిస్తున్నారు అని చరణ్ రెడ్డి అన్నారు.ఇలాంటి వ్యాఖ్యలు చేసిన సంజయ్ గైక్వాడ్ ను తక్షణమే కఠినంగా శిక్షించాలి అని శివ చరణ్ రెడ్డి డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మన్సూరాబాద్ డివిజన్ అధ్యక్షులు బుడ్డ సత్యనారాయణ,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి సామిడి చరణ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుర్రం శ్యామ్ చరణ్ రెడ్డి, డీసీసీ కార్యదర్శిలు ఎర్రం బెల్లి సతీష్ రెడ్డి,కళ్లెం నర్సింహ రెడ్డి, మహేందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పృథ్వీరాజ్ శ్యామల్ రెడ్డి,సతీష్ రెడ్డి, విటల్ రెడ్డి,మరియు ,బుంగరాజ్ ఇరిగి రమేష్, చర్ల రమేష్, ప్రకాష్, మరియు మహిళా నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## మేదరి కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 18

ప్రపంచ వెదురు దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం రోజున రాయికల్ మండల మహేంద్ర మేదరిసంఘం ఆధ్వర్యంలో రాయికల్ పట్టణం లోని భరతమాత విగ్రహం నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి ఎమ్మార్వో కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వి ఎస్ గార్డెన్ నందు సమావేశం ఏర్పాటు చేసుకొని ప్రకృతి సిద్ధంగా లభించే వెదురుతో పనిముట్లు తయారు చేస్తూ జీవనం కొనసాగించే మేదరి కులస్తులము. ఇతర రాష్ట్రాలలో ఎస్సీ ఎస్టీ జాబితాలో ఉన్నప్పటికీ, తెలంగాణలో మాత్రం బిసి ఏ జాబితాలో ఉన్నది. అట్టి దానిని ఎస్టీ జాబితాలో చేర్చాలి, మేదర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా శిక్షణ ఇచ్చి ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఇందూరు గంగాధర్, సలహాదారు గైని లచ్చన్న, రాయికల్ మండల అధ్యక్షులు సిలివేరి సురేష్, రాయికల్ పట్టణ సంఘం అధ్యక్షులు ఊరేడి లక్ష్మీ నరసయ్య, ఇందూరి రాజు, ఊరెడి గంగాధర్, చిలువేరు చిన్నరాజు, శనిగరపు రాజ నరసయ్య, చంద రాజ నరసయ్య, మహిళా సంఘం అధ్యక్షురాలు కనికరం రాజమణి, జమున, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.



## వినాయక మండలి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

మందమర్రి సెప్టెంబర్ 18: వార్త మిర్రర్ ప్రతినిధి పట్టణంలోని ఎస్వి టెంపుల్ ఏరియాలో ఓం శ్రీ వరసిద్ధి వినాయక మండలి ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్ర అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.గత 10 సంవత్సరాలుగా హిందూ,ముస్లిం, క్రిస్టియన్ లు ఐక్యమత్యంతో ఏరియాలో వినాయక నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకోవడం విశేషం. ఏరియాలోని హిందువులు,ముస్లింలు,క్రిస్టియన్లు అందరూ కలిసిమెలిసిగా వినాయక నవరాత్రి ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుంటున్నారు.గణేష్ నిమజ్జనం అనంతరం వినాయక మండలి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈసందర్భంగా పలువురు మతసామరస్యాలకు ప్రతీకగా హిందూ,ముస్లింలు ఐక్యమత్యంతో వేడుకలు నిర్వహించుకోవడం అభినందనీయమని కమిటీ సభ్యులను అభినందించారు. ఈకార్యక్రమంలో వినాయక మండలి కమిటీ సభ్యులు జాడ క్రాంతి కుమార్, మహ్మద్ ఖాసీం, రాంసింగ్, మేకల సాయికుమార్, రాం ఓవదేశ్, కిందింటి కుమార్ ,మేకల అరుణ్, దేశమల్ల సిద్దార్థ, భీమా గణేష్, జాడ కీర్తీ కుమార్, ఐలవేన ఈశ్వర్, జూపాక రేవంత్, సతీష్, కౌట్ల వెంకటేష్, భీమా గణేష్,రాజు శర్మ, శివ శర్మ,మహిళలు, భక్తులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



## కొత్తగూడెం కలెక్టరేట్ లో ఏసీబీ దాడి

### రూ 1.14లక్షలు లంచం తీసుకుంటు పట్టుబడ్డ జిల్లా హార్టికల్చర్ అధికారి

భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 18, వార్త మిర్రర్, కొత్తగూడెం కలెక్టరేట్లో ఏసీబీ దాడి. రూ లక్ష 14 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి రెడ్ హ్యాండెడ్ గా దొరికిన హార్టికల్చర్, సెరికల్చర్ అధికారి సూర్యనారాయణ.డ్రిప్ ఇరిగేషన్ కు సంబంధించిన సబ్సిడీ పొందెందుకు సర్టిఫై చేసేందుకు లంచం తీసుకుంటు ఉండగా ఏసీబీ దాడి. కొనసాగుతున్న దర్యాప్తు. సూర్యనారాయణ అదుపులోకి తీసుకున్న ఏసిబి డిఎస్పి వైరమేష్.



## కుటుంబాలలో మన సంస్కృతి, సంప్రదాయాలను నేటి తరానికి నేర్పించాలి

**ఆధ్యాత్మిక వాతావరణంలో కొండగట్టు గిరి ప్రదక్షిణ**

**సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్ జీ**

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 18

ప్రజలంతా కుల భేదాలు లేకుండా సమరసతా భావంతో జీవించాలని సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్ జీ అన్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టులో పౌర్ణమి సందర్భంగా గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం చిలుకూరు బాలాజీ శివార్చకులు సురేష్ ఆత్మారాం మహారాజ్ ఆధ్వర్యంలో సాగిన 18వ గిరిప్రదక్షిణ కార్యక్రమంలో సామాజిక సమరసత వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్ జీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ కుల భేదం లేకుండా సమరసత భావంతో జీవించాలన్నారు. ప్రతి కుటుంబాలలో మన సంస్కృతి, సంప్రదాయాలను నేటి తరానికి నేర్పించే ప్రయత్నం తలిదండ్రులు చేయాలన్నారు. అడవులను పరిరక్షిస్తూ మొక్కలు పెంచుతూ, ప్లాస్టిక్ రహిత వాతావరణం నిర్మాణం చేయాలని కోరారు. దేశభక్తి, దైవ భక్తిని పెంచుకుని సమాజ హితం కోసం పనిచేయాలని, మాతృభాషని రక్షించు కుంటూ, దేవాలయాల కేంద్రంగా భజన, సామూహిక భోజనం, ఇతిహాసాలను తెలిపే సత్సంగ ప్రవచనాలు జరగాలన్నారు.ఆధ్యాత్మిక వాతావరణంలో సాగిన ఈ 15 కిలోమీటర్ల కొండగట్టు గిరి ప్రదక్షిణ లో సుమారు 75 మంది కి పైగా భక్తులు పాల్గొన్నారు.. ఈ గిరి ప్రదక్షిణ లో ఒక శునకం కూడా భక్తుల తో పాటు 15 కిలోమీటర్లు నడవటం అందరిని ఆశ్చర్యానికి గురిచేసింది. ఇది భగవంతుని కృపా విశేషంగా భక్తులు చెప్పుకున్నారు. ఈ శునకం గత నాలుగు ఐదు సార్లు పౌర్ణమి సందర్భంగా గిరి ప్రదక్షిణ చేస్తున్నట్లు భక్తులు తెలిపారు.

# 180 కోట్ల రూపాయల వ్యయంతో నాలుగు ఫ్లైఓవర్లను శంకుస్థాపన చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

మిర్యాలగూడ సెప్టెంబర్ 18:-( వార్త మిర్రర్) బిఆర్ఎస్ ఎమ్మెల్యే పదేళ్లు అధికారంలో ఉన్న ప్రజల ప్రాణాల గురించి ఆలోచించ లేదు, నేడు 180 కోట్ల రూపాయల వ్యయంతో 4 ఫ్లై ఓవర్లు నిర్మించి ప్రజల కాపాడనున్నమని రాష్ట్ర రోడ్డు భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం మిర్యాలగూడ పట్టణం నార్కట్ పల్లి - అద్దంకి బై పాస్ రోడ్డుపై నాలుగు ఫ్లై ఓవర్ల నిర్మాణానికి వై జంక్షన్ వద్ద భూమి పూజ కార్యక్రమానికి చేసిన అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ సంవత్సరపు లోపు నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించానని తెలిపారు. పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ఎస్ఎల్ బిసి సొరంగం పనులు పూర్తి చేయలేదని ఎక్కడికక్కడే వదిలి పెట్టారని ఆరోపించారు. సొరంగం పనులు పూర్తి చేసేందుకు రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో నిధులు కేటాయించాలని కోరుతామని ఆయన తెలిపారు. పూర్తయితే జిల్లాలో 4 లక్షల ఎకరాలు సేద్యమవుతాయని నల్లగొండను బంగారు కొండ చేస్తామని ఆయన చెప్పారు. అమృత్ పథకం కింద నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి 316 కోట్ల రూపాయలు తీసుకొచ్చారని వాటితో ఓవర్ హెడ్ ట్యాంకులు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు, రోడ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ఫ్లై ఓవర్లు నిర్మించడం పట్ల మంత్రి కోమటిరెడ్డికి నాగార్జునసాగ్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక భారంతో ఉన్నప్ ప్రజల సౌకర్యార్థం సంక్షేమ అభివృద్ధి పనులు చేస్తున్నదని నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం హయంలో ఆగిన పనులు



చేపట్టామని తెలిపారు. వ్యవసాయ, వాణిజ్య పరంగా అభివృద్ధి చెందుతున్న మిర్యాలగూడలో ఫ్లై ఓవర్లు నిర్ణీత గడువులో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి కోరారు. మంత్రుల తోడ్పాటుతో రాష్ట్రంలో ప్రజలు మిర్యాలగూడ వైపు చూసేలా అభివృద్ధి చేస్తానని సభకు అధ్యక్షత వహించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. సమావేశంలో ఆర్ అండ్ బి ఇంజనీర్ ఇన్ చీఫ్ పి.మధుసూదన్ రెడ్డి, ఎస్ఇ సత్యనారాయణరెడ్డి, డిసిసి అధ్యక్షుడు కె. శంకర్ నాయక్, నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డిలు పాల్గొన్నారు.

# కేకే5 గనిలో కార్మికుడి మృతి

**మ్యాన్ రైడింగ్ నుండి పడి పోయిన కోల్ కట్టర్ లక్ష్మణ్**

**ఆసుపత్రికి తరలించిన సాటి కార్మికులు**

**అప్పటికే మరణించినట్లు వైద్యుల నిర్ధారణ**

**గని ప్రమాదంగా గుర్తించాలి**

**కార్మిక సంఘాల డిమాండ్**



మందమర్రి సెప్టెంబర్ 18: వార్త మిర్రర్ ప్రతినిధి సింగరేణి ఏరియాలోని కేకే 5 గనిలో కార్మికుడి మ్యాన్ రైడింగ్ పై నుండి కార్మికుడి మృతి చెందిన సంఘటన బుధవారం పట్టణంలో సంచలనాన్ని సృష్టించింది. ఏరియాలోని సింగరేణి కేకే5 గనిలో మంగళవారం రెండవ బదిలీలో కేకే5 గనిలో కోల్ కట్టర్ గా విధులు నిర్వహిస్తున్న మోకెనపల్లి లక్ష్మణ్ రెండవ షిఫ్ట్ విధులు ముగించుకొని, గని ఉపరితలానికి మ్యాన్ రైడింగ్ పై వస్తుండగా మార్గమధ్యలో మ్యాన్ రైడింగ్ నుండి కింద పడిపోయాడు. అతని వెనుకాల వస్తున్న తోటి కార్మికులు గమనించి, గని అధికారులకు సమాచారం అందించి, కార్మికుడిని గని ఉపరితలానికి తీసుకు వచ్చేందుకు స్ట్రక్చర్ సైతం లేకపోవడం కార్మికులే లక్ష్మణ్ ను ఎంతో ప్రయాసకు ఓర్చి చేతులమీదుగా గని ఉపరితలానికి తీసుకు వచ్చి, హుటాహుటిన ఏరియాలోని కేకే డిస్పెన్సరి కి తీసుకువెళ్లారు. డిస్పెన్సరిలో సరైన వైద్యులు అందుబాటులో లేకపోవడంతో, మెరుగైన వైద్యం కోసం రామకృష్ణపూర్ సింగరేణి ఏరియా ఆసుపత్రికి



తరలించగా, పరీక్షించిన వైద్యులు అప్పటికే కార్మికుడు మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె లు కలరు. కాగా ప్రమాదం సమాచారం అందుకున్న కార్మిక సంఘాల నాయకులు శైలేంద్ర సత్యనారాయణ(ఏఐటియుసి), భీమనాదుని సుదర్శన్(ఏఐటీయూసీ),కాంపెల్లి సమ్మయ్య (ఐఎన్టి యుసి), దేవి భూమయ్య(ఐఎన్టియుసి), ఎస్ నాగరాజ గోపాల్(సిఐటియు),అల్లి రాజేందర్ (సిఐటియు)లు ఆసుపత్రికి చేరుకుని, ప్రమాద వివరాలను తెలుసుకున్నారు. అనంతరం కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ, భూగర్భ గనిలో మ్యాన్ రైటింగ్ పై జారి పడడంతో కోల్ కట్టర్ కార్మికుడు లక్ష్మణ్ ప్రమాద స్థలంలోనే మృతి చెందాడని, కార్మికుని మృతిని గని ప్రమాదంగా గుర్తించి, మృతునికి రావాల్సిన అన్ని రకాల యాక్సిడెంట్ బెనిఫిట్స్ తో పాటు బ్యాంకు భీమా వర్తింపజేయాలని, మృతుని డిపెండెంట్ కు సూటబుల్ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. అధికారులు బొగ్గు ఉత్పత్తిపై చూపెట్టిన శ్రద్ధ కార్మికుల రక్షణకు, సౌకర్యాల కల్పనకు చూపెట్టడం లేదని ఆరోపించారు. గనిలో ప్రమాదం జరిగితే గాయపడ్డ కార్మికుడిని ఉపరితలానికి తీసుకు వచ్చేందుకు స్ట్రక్చర్ సైతం అందుబాటులో లేకపోవడం విచారకరమని యాజమాన్యం తీరుపై తీవ్రంగా మండిపడ్డారు. అదేవిధంగా బుధవారం ఉదయం సైతం అన్ని కార్మిక సంఘాల నాయకులు గని వద్దకు చేరుకొని, కార్మికుని మృతిని గని ప్రమాదంగా గుర్తించి అన్ని రకాల యాక్సిడెంట్ బెనిఫిట్స్ అందజేయాలని డిమాండ్ చేస్తూ, కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు పెద్ద ఎత్తున గని ముఖద్వారం ఎదుట బైఠాయించి, ధర్నా నిర్వహించారు చివరికి ఏరియా జిఎం జి దేవేందర్ గని వద్దకు చేరుకొని, కార్మికుల్ని కార్మిక సంఘాల నాయకుల్ని శాంతింపజేస్తూ, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి, లక్ష్మణ్ కుటుంబానికి ఆదుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

# గణేష్ శోభాయాత్ర వేళఆడబిడ్డకు అవమానం

**బీజేపీ మహిళ నాయకురాల్లను కించ పరిచిన వారిపై చర్యలు తీసుకోవాలి**

**కలెక్టర్, ఎస్ పి కి పిర్యాదు**

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 18మంగళవారం రోజున జరిగినటువంటి వినాయక నిమజ్జన మహోత్సవ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జగిత్యాల నియోజకవర్గం ఇన్చార్జి డాక్టర్ భోగ శ్రావణి ని దూషిస్తూ మాట్లాడిన వారిపై చర్యలు తీసుకోవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ కి, ఎస్పీ కి వినతి పత్రం అందించిన భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా నాయకురాలు.ఈ సందర్భంగా జగిత్యాల రూరల్ మండల అధ్యక్షుడు నలువాల తిరుపతి మాట్లాడుతూ....జగిత్యాల పట్టణంలో రెండవ రోజు గణేష్ నిమజ్జన శోభాయాత్రలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, మున్సిపల్ మాజీ చైర్పర్సన్, నియోజకవర్గ ఇన్చార్జ్ బోగ శ్రావణి నిమజ్జనాన్ని తిలకించేందుకు స్థానిక టవర్ సర్కిల్ వద్దకు వచ్చి గణేష్ నిమజ్జనాన్ని భక్తులతో కలిసి తిలకిస్తుండగా హిందుత్వవాద ముసుగు వేసుకున్న కొంతమంది నాయకులు అసభ్య పదజాలంతో శ్రావణి మరియు మహిళా మోర్చా నాయకురాలను ఇక్కడ నుండి వెళ్లిపోవాలంటూ వారిని మహిళలను అగౌరపరిచే విధంగా దూషిస్తూ మాట్లాడి నటువంటి వారిపై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ



మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఈరోజు జగిత్యాల జిల్లా కలెక్టర్ కి, ఎస్పీ కి వినతి పత్రం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు, సిరికొండ రాజన్న, జిల్లా కోశాధికారి దశరథ్ రెడ్డి, పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు దూరిశెట్టి మమత, పవన్ సింగ్, గంగరాజం, భానుప్రియ మ్యాకల లక్ష్మి, గడ్డల లక్ష్మి, సోమ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్లో ఉండటం ఇష్టం లేక విద్యార్థి ఆత్మహత్యాయత్నం

## దర్యాప్తు చేస్తున్న మహేశ్వరం పోలీసులు



మహేశ్వరం వార్త మిర్రర్ సెప్టెంబర్ 18 : మహేశ్వరం గేటు వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ హాస్టల్ లో ఇంటర్ బైపీసీ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి సిద్దు హాస్టల్ మొదటి అంతస్తు పై నుండి దూకడంతో గాయాల య్యాయి. వెంటనే గమనించిన హాస్టల్ ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు చికిత్స నిమిత్తం నగరంలో ఉన్న ఆస్పత్రికి తరలించారు. హాస్టల్ లో ఉండడం ఇష్టం లేక కుటుంబ సభ్యులు బలవంతంగా హాస్టల్ లో చేర్పించడం ఇష్టం లేక మొదటి అంతస్తు పై నుండి దూకాడు. ప్రస్తుతం ప్రాణాపాయం లేకుండా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు . విద్యార్థి సిద్దు హైద్రాబాద్ సంతోష్ నగర్ కి చెందినవాడు.మహేశ్వరం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## గని ప్రమాదాలు కావు ప్రభుత్వ,యాజమాన్య హత్యలే

**-బాధ్యులైన అధికారులపై హత్య నేరం కేసు నమోదు చెయ్యాలి**

**-సీపీఎం జిల్లా కార్యదర్శి సంకే రవి డిమాండ్**

మందమర్రి సెప్టెంబర్ 18: వార్త మిర్రర్ ప్రతినిది
సింగరేణిలోని శ్రీరాంపూర్ ఏరియా,ఇందారం ఖని,

మందమర్రి ఏరియా కేకే 5 గనుల్లో గత వారం రోజుల వ్యవధిలో ఇద్దరు కార్మికులు యాజమాన్య నిర్లక్ష్యం మూలంగానే మరణించారని కార్మికుల మృతిని గని ప్రమాదాలుగా కాకుండా యాజమాన్య హత్యలుగా పరిగనించి సంబందిత అధికారులపై హత్యా నేరం కేసు నమోదు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి డిమాండ్ చేశారు. కాసిపేట మండలం సోమగూడెంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.తమ తప్పిదాలను కప్పి పుచ్చుకోవడం కోసం యాజమాన్యం గని మరణాలుగా గుర్తించక పోగా చనిపోయిన కార్మికుడికి,వారి కుటుంబ సభ్యులకు అన్యాయం చేసే విధంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు.మొన్న శ్రీరాంపూర్,నిన్న మందమర్రి ఏరియాలో కార్మికులు మరణించడం బాధాకరమైన విషయం అని ఆందోళన వ్యక్తం చేశారు.లాభాలను లెక్కించుకునే యాజమాన్యం కార్మికుల ప్రాణాలను కాపాడడం కోసం చేపట్టాల్సిన రక్షణ చర్యలను గాలికి వదిలేసిందని విమర్శించారు. ప్రమాదంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న కార్మికులను తీసుకు వెళ్లడానికి స్ట్రక్చర్ కూడ లేకపోవడ అందు. బాటులో అంబులెన్స్ లు లేకపోవడం, ఆసుపత్రుల్లో డాక్టర్లు లేకపోవడం శోచనీయం అన్నారు.బొగ్గు ఉత్పత్తిలో కీలకంగా పనిచేస్తున్న కార్మికుల ప్రాణాలు అంటే యాజమాన్యానికి లెక్క లేకుండా పోయిందని కార్మికుల మరణాలను గని ప్రమాదాలుగా గుర్తించి ఒక్కొక్కరికి కోటి రూపాయల నష్టపరిహారం, రావలసిన ఇతర బెనిఫిట్స్ చెల్లించాలని,వెంటనే వారి మృతుల కుటుంబాల్లో ఒకరికి పర్మనెంట్ ఉద్యోగం ఇవ్వాలని నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా యాజమాన్యం తగిన చర్యలు చేపట్టాలన్నారు .ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు దూలం శ్రీనివాస్,గుమాస అశోక్, దాగం రాజారాం,చల్లూరి దేవదాస్,ఏల్పుల శంకర్ లు పాల్గొన్నారు.



## బాపుజి యువజన సంఘం ఆధ్వర్యంలో లడ్డు రూ. 71,000/- దక్కించుకున్న పగడాల నరేష్ గౌడ్,

వార్త మిర్రర్ శంషాబాద్ వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శంషాబాద్ మండలం జూకల్ గ్రామంలో హనుమాన్ దేవాలయం లో బాబూజీ యువజన సంఘం వారి ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వరసిద్ధి వినాయక లడ్డు వేలం పాటలు పోటా పోటీగా పాల్గొని అదే గ్రామానికి చెందిన పగడాల నరేష్ గౌడ్ 71,000 రూపాయలకు లడ్డు కైవసం దక్కించుకున్నారు. అనంతరంస్వామి వారికి ధరించినవస్త్రాలను 45 వేల రూపాయలకు వేలంపాటలో దక్కించుకున్నారు అంతరం వారు మాట్లాడుతూ... 11 రోజులు నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పూజలు అందుకున్న గణనాథుని లడ్డు కైవసం చేసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. పూజా కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మల్లారెడ్డి, సత్యానందం, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## తార్నాక లో జాక్వార్ షోరూం..ప్రారంభించిన షబ్బీర్ అలీ, ఎమ్మెల్సీ బుగ్గారపు దయానంద గుప్తా, డాక్టర్ పెండ్యాల హరినాథ్ బాబు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 18... సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధి తార్నాక లోని రమేష్ ట్రేడర్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన జాక్వార్ షోరూం(కంప్లీట్ బాత్రూం సొల్యూషన్స్)ను బుధవారం ముఖ్య అతిథులుగా ఎస్సీ ఎస్టీ ఓబీసీ మైనార్టీ అఫైర్స్ అడ్వైజర్ మహ్మద్ షబ్బీర్ అలీ, ఎమ్మెల్సీ బుగ్గారపు దయానంద్ గుప్తా, రెండు తెలుగు రాష్ట్రాల జాక్వార్ షోరూం ఇన్చార్జి డాక్టర్ పెండ్యాల హరినాథ్ బాబు, బ్రాంచ్ హెడ్ అభిజిత్ సింగ్ తో కలిసి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ నాణ్యత మన్నిక స్పెషల్ అట్రాక్షన్ ఉన్నవాటికి కస్టమర్స్ మొగ్గు చూపుతున్నారని తెలిపారు. మారుతున్న ట్రెడిషనల్ కు అనుగుణంగా కొత్త ఒరువడులతో ముందుకు రావాలని సూచించారు. యువత చదువుకొని ఉద్యోగం వైపు చూడకుండా బిజినెస్ పెట్టి ఉపాధి కల్పించడం గొప్ప విషయమని ప్రొప్రైటర్ రాధాకృష్ణను కొనియాడారు. ఎమ్మెల్సీ దయానంద్ గుప్త మాట్లాడుతూ కస్టమర్స్ ఆలోచన తగ్గట్టుగా షోరూమ్ లు నెలకొల్పాల్సిన అవసరం ఉందన్నారు. జాక్వార్ ఇంచార్జ్ డాక్టర్ పెండ్యాల హరినాథ్ బాబు మాట్లాడుతూ జాక్వార్ కంప్లీట్ బాత్రూం సొల్యూషన్స్ పట్ల కస్టమర్ పెరుగుతున్నారని దానికి తగ్గట్టుగా రెండు తెలుగు రాష్ట్రాల్లో మరిన్ని బ్రాంచీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తార్నాక జాక్వార్ కంప్లీట్ బాత్రూం సొల్యూషన్స్ షోరూం ప్రొప్రైటర్ రాధాకృష్ణ మాట్లాడుతూ నూతన గృహాలకు అవసరమైన కస్టమర్స్ కు తగ్గట్టుగా జాక్వార్ కంప్లీట్ బాత్రూం ఐటమ్స్ పరిచయం చేస్తున్నామని, నాణ్యత మన్నిక అధికంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్ ట్రేడర్స్ ప్రొప్రైటర్ రమేష్ తోపాటు డిస్ట్రిబ్యూటర్స్ కస్టమర్స్ తదితరులు పాల్గొన్నారు.



## అల్లికోల్ తండా నాయక్ యువ శక్తి యూత్ ఆధ్వర్యంలో రూ. 1,11000/- లడ్డు కేతావత్ వాసు కైవసం

వార్త మిర్రర్ శంషాబాద్ శంషాబాద్ మండలం అల్లికోల్ తండా నాయక్ యువ శక్తి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన లంభోదరని లడ్డు బుధవారం అంగరంగ వైభవంగా వేలంపాట జరిగింది వేలం పాటలో పోటాపోటీగా పాల్గొని అదే గ్రామానికి చెందిన కేతవత్ వాసు నాయక్, ఒక లక్ష 11 వేల రూపాయలకు వినాయకుని లడ్డు కైవసం చేసుకున్నారు.రెండవ లడ్డును మరో భక్తుడు కేతవత్ రవి నాయక్, 35వేల రూపాయలకు లడ్డు కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పద కొండు రోజులు భక్తిశ్రద్ధలతో పూజలు అందుకున్న మహాగణపతి లడ్డును కైవసం చేసుకోవడం ఎంతో శుభ పరిణామన్నారు. అనంతరం నాయక్ యువశక్తి యూత్ కమిటీ సభ్యులు ఇరువురికి గణేష్ లడ్డు ప్రసాదాన్ని అందజేసి శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో రూప్లా నాయక్,హేమ్లా నాయక్,రతన్,శంకర్, వాసు,కిషన్, విజయ్, అంబ్యా ,శ్రీను,సునీల్, మరియు కమిటీ సభ్యులు గ్రామస్తులుతదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## డిబిఎస్ఏ.... బీమ్ డ్రం ఆధ్వర్యంలో ఓయూలో ఘనంగా పెరియార్ ఈవి రామస్వామి జయంతి వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 18.... డిబిఎస్ఏ,భీం డ్రమ్ ఆధ్వర్యంలో ఆత్మగౌరవ హక్కుల ఉక్కు పిడికిలి,మానవత్వపు మట్టి పరిమళం ,ద్రావిడ సాంస్కృతిక పోరాట యోధుడు పెరియార్ 145 వ జయంతి సందర్భంగా ఓయూ ఆర్ట్స్ కాలేజ్ నుండి లా కాలేజ్ వరకు నల్ల చొక్కాలతో ర్యాలి నిర్వహించారు.అనంతరం ఓయూ ఆర్ట్స్ కాలేజ్ రూమ్ నంబర్ 57 లో సభ ను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సభకు డి.బి.ఎస్.ఏ ,భీం డ్రమ్ వ్యవస్థపాక అధ్యక్షులు డా.నలిగంటి శరత్ చమార్ అధ్యక్షత వహించి పెరియార్ నువ్వు మనువాదుల గుండెల్లో రివాల్వర్ ,పెరియార్ నీకు బహుజనులందరి జోహార్లు అంటూ, ఈ దేశ మూలవాసుల చరిత్ర, నాగరికత రక్షించడంలో దళిత బహుజన ప్రజలు, విద్యార్థులు, మేధావుల, కళా నాయకులు, జ్ఞాన నాయకులు ముందు వుండలని నలిగంటి శరత్ చమార్ పేర్కొన్నారు.ప్రొ. కంచె ఐలయ్య మాట్లాడుతూ పెరియార్ జీవితాన్ని, పోరాటం గుర్తుకు చేస్తూ, హరప్ప నాగరికత మూలాలు, గొప్పతనం గురించి చేప్పాడు. నాగరికతకు మూలం నాగలి, ఈ దేశ అభివృద్ధి మొత్తం దళిత బహుజన ప్రజలు, చమట రక్తంతోనే నిర్మిచబడి దన్నారు.ముమ్మాటికీ ద్రావిడ చరిత్ర, సంస్కృతినీ కాపాడండి, బర్రె జాతీయ జంతువు, కాకీ జాతీయ పక్షి గొప్ప లక్షణాలు గురించి చెప్పాడు. పెరియార్ జయంతినీ నేషనల్ సోషల్ జస్టిస్ డే చేయాలి పేర్కొన్నారు. దళితులు, బహుజనులు మేధావుల అందరు ఇంగ్లీష్ లో రచన చేయాలి ఆర్య బ్రాహ్మణ కుట్రలు బద్దలు కొట్టి, ఈ దేశాన్ని, రాజ్యాంగంను రక్షించాలని కంచె ఐలయ్య పేర్కొన్నారు.వక్తలు ప్రొ. కంచే ఐలయ్య,వేముల ఎల్లన్న,విమలక్క,దాసోజు లలిత,ప్రొ.రామ్ షెఫర్డ్, బొర్రా అరుణ్ అంబేద్కర్ ,రామంచ భరత్ అందే భాస్కర్ ,సురేష్ మహాజన మేడే శాంతి కుమార్ ,గాదె వెంకట్, హాజరై ప్రసంగించారు.ఈ కార్యక్రమాన్ని డి.బి.ఎస్.ఏ రాష్ట్ర కో ఆర్డినేటర్ జంగిలి దర్శన్ సమన్వయం చేశారు.ఈ కార్యక్రమంలో డిబిఎస్ఏ రాష్ట్ర కో ఆర్డినేటర్ జంగిలి దర్శన్,డి.బి.ఎస్.ఏ స్పోక్స్ పర్సన్ కాసర్ల మధు,డి.బి.ఎస్.ఏ వరంగల్ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ చిన్నా,డి.బి.ఎస్.ఏ ఓయూ ప్రెసిడెంట్ సమీర్,డి.బి.ఎస్ ఏ సోషల్ మీడియా దారమల్ల రమేష్,సతీష్,మరియు ఓయూ విద్యార్థి సంఘాల నాయకులు కంచర్ల బద్రి, వలిగొండ నర్సింహ,కొంగల పాండు,శ్రీనివాస్ యాదవ్, ఉదయ్, సుమంత్, వేదాంత్ మౌర్య,తాళ్ల అజయ్, నవీన్, అమర్, టోనీ బిక్కల్, పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తి నేటి యువతకు ఆచరణీయం ... ఎమ్మెల్సీ ప్రొ కోదండరామ్

**తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు ప్రతిబింబించేలా 21న కొండాలక్ష్మణ్ బాపూజీ వర్ధంతి కార్యక్రమం**

**ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణను, రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవిలను కలిసి కార్యక్రమానికి ఆహ్వానించిన.**

**దాసు సురేశ్ – బీసీ రాజ్యాధికార సమితి.**



హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి...కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యమ స్ఫూర్తి నేటి యువతకు ఆచరణీయమని తెలంగాణ ఎమ్మెల్సీ ప్రొ కోదండరామ్ వెల్లడించారు. బీసీ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో, మూడు తరాల ఉద్యమ యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పురస్కరించుకొని సెప్టెంబర్ 21న జలదృష్టం నిర్వహించబడనున్న వర్ధంతి కార్యక్రమపు పోస్టర్ ను భుదవారం తన స్వగృహము నందు ఆవిష్కరించారు. తదనంతరం బీసీ రాజ్యాధికార సమితి ముఖ్య నాయకులు ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ, మరియు రిటైర్డు ఐఏఎస్ చీరంజీవులను కలిసి ఈ కార్యక్రమానికి ఆహ్వానించారు. 1915 సెప్టెంబర్ 27న అదిలాబాద్ జిల్లాలో జన్మించి, భారత స్వాతంత్ర ఉద్యమంలో ప్రముఖంగా నిలిచిన బాపూజీ గారు, మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్ వంటి మహానాయకుల స్ఫూర్తితో భారత జాతీయోద్యమంలో పాల్గొన్నారు. తెలంగాణ తొలి ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, రాష్ట్రం సాధించే వరకు రాజకీయాలకు దూరంగా ఉండటానికి శపధం చేసిన ఈ మహానాయకుడు, తన న్యాయ విద్యతో, హరిజన ఉద్యమం, చాకలి ఐలమ్మ కుటుంబం కోసం చేసిన పోరాటం అందరికీ ఆదర్శనీయమని మందకృష్ణ బాపూజీని శ్లాగించారు.. తెలుగు ప్రజలు అన్నతమ్ముల వలె కలిసుండాలన్న ఆయన ఆశయం, ప్రత్యేక రాష్ట్రం కోసం 98 ఏళ్ల వయసులో ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద చేసిన దీక్ష, ఆయన నిరంతర త్యాగస్వరూపాన్ని మనందరికీ గుర్తుచేస్తాయి రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు గుర్తుచేశారు..కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణలో సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడిన మహానాయకుడనీ. ఆయన జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తి దాయకమని" దాసు సురేష్ పేర్కొన్నారు. బాపూజీ సేవలను స్మరించుకుంటూ జరగబోయే ఈ వర్ధంతి కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమకారులను ప్రత్యేకంగా ఆహ్వానించి వారిని సన్మానించనున్నామని దాసు సురేశ్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి కమిటీ కన్వీనర్ మారేపల్లి లక్ష్మణ్, కో కన్వీనర్లు శ్రీమాన్ తులసి, బండారు పద్మావతి, నాగమణి ,వరిపల్లి అనిల్ తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికలలో సగరులు చైతన్యవంతులై ముందడుగు వేయాలి

## సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర




నాగర్ కర్నూల్ వార్త మిర్రర్ ప్రతినిధిరాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సగరులు చైతన్యవంతులై రాజకీయంగా ముందడుగు వేయాలని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర పిలుపునిచ్చారు. బుధవారం నాగర్ కర్నూల్ పట్టణంలోని మేస్త్రీల సంఘం భవనంలో నిర్వహించిన జిల్లా సగర సంగం సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లాలోని వివిధ గ్రామాలు మండలాల నుంచి హాజరైన సగర కుల నాయకులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో సగరులు అత్యధిక జనాభా కలిగిన నాగర్ కర్నూల్ జిల్లాలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక పంచాయతీలు ఎంపీటీసీలు కైవసం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాజకీయంగా ముందడుగు వేసేందుకు సగరులంతా చైతన్యవంతులై ఏకతాటిపై ముందుకు నడవాలని సూచించారు. అధికార పార్టీతో పాటు అన్ని రాజకీయ పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికలలో సగరులకు మెజారిటీ స్థానాలలో అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. సగరులను విస్మరించే ఏ పార్టీ అయినా ఓడించడానికి సగరులు ఏకమవుతారని తెలియజేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ముందు పెట్టిన ప్రధాన డిమాండ్ల సాధన కోసం తాము అన్ని జిల్లాలలో పటిష్టమైన కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు. అక్టోబర్ ఆరవ తేదీన నాగర్ కర్నూల్ జిల్లా సగర సంఘం నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. జిల్లా నూతన కమిటీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ప్రచార కమిటీని నియమించారు. సగర సంఘం నాగర్ కర్నూల్ టౌన్ అధ్యక్షులు బాలయ్య సగర అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, రాష్ట్ర సంఘం ముఖ్య సలహాదారులు ఆర్ బి ఆంజనేయులు సగర, రాష్ట్ర ఉపాధ్యక్షులు మొల్ల బాబు సగర, వేముల వెంకటయ్య సగర, మోడల ఆంజనేయులు సగర, బుడ్డన్న సగర, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి లు వివేకానంద సగర, సంగిశెట్టి గంగాధర్ సగర, కార్యనిర్వాహక కార్యదర్శి చీర్ల విష్ణు సగర, రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు మర్క సురేష్ సగర, ప్రధాన కార్యదర్శి ఉప్పరి మహేందర్ సగర, రాష్ట్ర మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి సగర, మాజీ జిల్లా అధ్యక్షులు ఆవుల భాస్కర్ బాబు సగర, మాజీ జిల్లా గౌరవాధ్యక్షులు భీమయ్య సగర, రాష్ట్ర మాజీ యువజన సంఘం ఉపాధ్యక్షులు పర్వతాలు సగర, జిల్లా మాజీ కోశాధికారి పద్మయ్య సగర, మాజీ రాష్ట్ర నాయకులు చంద్ర నారాయణ సగర, నాగర్ కర్నూల్ తాపీ మేస్త్రీల సంఘం అధ్యక్షులు రాముడు సగర జిల్లాలోని అన్ని మండలాల, గ్రామ కమిటీల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.నాగర్ కర్నూల్ జిల్లా సగర సంఘం ఎన్నికల ప్రచార కమిటీ నాగర్ కర్నూల్ జిల్లా ఎన్నికల ప్రచార కమిటీ కన్వీనర్ గా తెలంగాణ సగర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మోడల ఆంజనేయులు సగర, కో కన్వీనర్లుగా రాజు సగర, వెంకటయ్య సగర, రాజశేఖర్ సగర, వెంకటేష్ సగర లు నియమితులయ్యారు.

# కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోకన్న జన్మదిన వేడుకలు గోవిందరావుపేట మండల కేంద్రం లో ఘనంగా నిర్వహించడం జరుగుతుంది



గోవిందరావుపేట, సెప్టెంబర్ 18, వార్త మిర్రర్, నేడు గురువారం రోజునా మన ప్రియతమా నాయకులు ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యంగ్ %డ% డైనమిక్ లీడర్ పైడాకుల అశోకన్న జన్మదిన వేడుకలను గోవిందరావుపేట మండల కేంద్రం లో ఉదయం 10 గంటలకు నిర్వహించబడును. అలాగే ప్రభుత్వ ధవాఖాన ( హాస్పిటల్ ) నందు పండ్ల పంపిని చేయబడును.కావునా మండల,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు, నాయకులు, గ్రామ నాయకులు, మహిళ నాయకులు,అభిమానులు, కార్యకర్తలు మరియు ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా సోషల్ మీడియా మిత్రులందరు తప్పకుండా రాగలరని కోరుతూకొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి ములుగు జిల్లా అధ్యక్షులు



# జై జై సిద్ధి వినాయక బై బై గణనాయక దైవత్వం ఉట్టిపడేలా గణనాథుడి నిమజ్జన యాత్ర

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి

హయత్ నగర్ డిపో రోడ్డు శాంతినగర్ కాలనీలో శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వినాయకుడి లడ్డు పాటను నిర్వహించి లడ్డు విజేత కట్ట అశోక్ సాయి ప్రసన్నా రెడ్డి, చిన్న లడ్డు విజేత నేడిగొండ సురేష్ నవీన, దంపతులకు అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించిన శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ సభ్యులు అనంతరం నిమజ్జన యాత్రలో , జై జై సిద్ధి వినాయక బై బై గణనాయక అంటూ దైవత్వం ఉట్టిపడేలా గణనాథుడిని అలంకరించి నిమజ్జన శోభాయాత్ర శాంతినగర్ హయత్ నగర్ పురవీధుల గూండా యువత ఆటపాటలతో చిన్నారుల నృత్యాలతో ఘనంగా శుభయాత్రను నిర్వహించారు శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ సభ్యులు, ఈ కార్యక్రమంలో జస్వంత్ రెడ్డి, శివానంద్ సాగర్, అజయ్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి ,రక్షిత్ రెడ్డి, మణికంఠ గౌడ్, విజయ్, అఖిల్, సంతోష్ ,హరి ,క్రాంతి సభ్యులు శాంతినగర్ ప్రజలు మహిళలు చిన్నారులు నిమజ్జన యాత్రలో పాల్గొన్నారు





# మైనార్టీ గురుకులాన్ని సందర్శించిన జిల్లా అడిషనల్ కలెక్టర్, అడిషనల్ ఎస్పీ

**అదృశ్యమైన గురు విద్యార్థుల కోసం నాలుగు బృందాలు గా పోలీసులు**

**తమ పిల్లలు ఎక్కడ అని అధికారులతో కన్నీటి పర్యంతమైన తల్లిదండ్రులు**

దేవరకొండ సెప్టెంబర్ 18 వార్త మిర్రర్ :


దేవరకొండ మండలం కొండ భీమనపల్లి గ్రామ పరిధిలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో అదృశ్యమైన ముగ్గురు విద్యార్థుల వివరాలు తెలుసుకోవడానికి అడిషనల్ కలెక్టర్ జే.శ్రీనివాస్, అడిషనల్ ఎస్పీ రాములు నాయక్ లు మైనార్టీ గురుకుల పాఠశాలను సందర్శించారు. వారితోపాటు దేవరకొండ ఆర్డిఓ శ్రీరాములు డీఎస్పీ గిరిబాబు లు పాఠశాలలో ప్రిన్సిపాల్ ను సిబ్బందిని విద్యార్థుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పోలీసులు నాలుగు బృందాలుగా ఏర్పడి విద్యార్థులను వెతుకుతున్నట్లు పోలీసు వారు తెలిపారు. విద్యార్థుల ఆచూకీ లభించిన తర్వాత సమగ్ర విచారణ జరిపి పాఠశాల సిబ్బంది పై చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. పాఠశాలను సందర్శించిన ఉన్నత అధికారులను విద్యార్థుల తల్లిదండ్రులు జిల్లా అధికారులను తమ పిల్లలు ఎక్కడున్నారో ఏమయ్యారో తెలపాలంటూ అధికారులతో తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమయ్యారు. తమ పిల్లల వివరాలు వీలైనంత తొందరగా అధికారులతో మొరపెట్టుకున్నారు..



# పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరచాలి జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే

వార్తా మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 18

చౌటుప్పల్ మండలం తూప్రాన్ పేట్ తెలంగాణ బాలికల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజీని సందర్శించారు. సిబ్బంది, విద్యార్థినుల హాజరు రిజిస్టర్లను, తరగతి గదులను పరిశీలించారు. దాదాపు గంటసేపు ఫిజిక్స్ సైన్స్, సోషల్ సబ్జెక్టుల పై విద్యార్థినులను ప్రశ్నలు అడిగి వారు ఇచ్చిన జవాబులపై అభినందించారు. ఈ సందర్భంగా వచ్చే పరీక్షలలో పదికి పది ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. అనంతరం ఆయన విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. వసతి గృహంలో వారికి అదుపుతున్న వసతుల పట్ల అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా వసతులు కల్పించాలని, పరిశుభ్రత, పారిశుధ్యంపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని ప్రిన్సిపల్ కవితకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సునీల, ఫిజిక్స్ సబ్జెక్టు టీచర్ విద్యావతి, బయోసైన్స్ టీచర్ మాధవి, సిబ్బంది ఉన్నారు.




# మహబూబాబాద్ జిల్లా వరద బాధితుల కోసం 30 టన్నుల బియ్యాన్ని అందజేసిన రైస్ మిల్లర్ అసోసియేషన్

మిర్యాలగూడ, సెప్టెంబర్ 18:–( వార్త మిర్రర్) ఇటీవల భారీ వర్షాలు, వరదలకు నష్టపోయిన మహబూబాబాద్ జిల్లా బాధితుల సహాయార్థం రైస్ మిల్లర్ల అసోసియేషన్ తరపున సుమారు 30 టన్నులు బియ్యం రవాణా చేస్తున్న లారీలకు బుధవారం సాయంత్రం రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి బుధవారం పచ్చ జెండా ఊపి పంపించారు. కార్యక్రమంలో నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, మిర్యాలగూడ, నాగార్జునసాగర్ ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, కుందూరు జయవీర్ రెడ్డి, డిసీసీ అధ్యక్షుడు కె శంకర్ నాయక్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, రాష్ట్ర కార్యదర్శి రేపాల మధుసూదన్, ధనమల్లయ్య, మిర్యాలగూడ అధ్యక్ష, కార్యదర్శులు గౌరు శ్రీనివాస్, బి.వెంకటరమణ చౌదరి, గుడిపాటి శ్రీనివాస్, కోశాధికారి మాషెట్టి శ్రీనివాస, చిల్లంచర్ల శ్రీనివాస్, రేపాల అంతయ్య, కర్నాటి లక్ష్మీనారాయణ, గందే రాము, గుడిపాటి నవీన్ లున్నారు





# చుక్కాపూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం.

**- బిఉప్పల చారిటబుల్ ట్రస్ట్,కామినేని హాస్పిటల్,లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ వారి సౌజన్యంతో.**

కల్వకుర్తి తలకొండపల్లి సెప్టెంబర్ 18 వార్త మిర్రర్ ప్రతినిధి:– కల్వకుర్తి నియోజకవర్గ0 తలకొండపల్లి మండలలో వాతావరణం దృష్టిలో ఉంచుకొని సీజనల్ వ్యాధులు గ్రామాల్లో వ్యాపిస్తున్నాయి అని గ్రహించి ప్రజలందరూ బాగుండాలని రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం చుక్కాపూర్ గ్రామంలో 21వ వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత,మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్,తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.డాక్టర్ అఖిల్ డాక్టర్ అనిల్ మరియు కామినేని హాస్పిటల్ ఆధ్వర్యంలో వైరల్ ఫీవర్ వంటి వ్యాధుల బారిన పడిన వారికి మందులు అందజేసి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వెంకటేష్,గ్రామ పెద్దలు,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ వొడిలోకి చేరిన గణనాథులు శోభాయమానగా వినాయకుని శోభయాత్ర



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 18

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట గ్రామం లో యంగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో సాంప్రదాయ వాయిద్యాలతో ఎలాంటి శబ్ద కాలుష్యం లేకుండా ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో వినాయకుని శోభాయాత్ర నిర్వహించి నిమజ్జనం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మహిళలు మంగళహారతులతో గణపతి పూజా కార్యక్రమంలో పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి తదనంతరం శోభ యాత్రలో పాల్గొన్నారు. శోభయాత్ర లో మహిళలు,బాల, బాలికలు, యువకుల కోలాట, నృత్యాల మధ్య శోభయమానంగా శోభయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యంగ్ స్టార్ యూత్ సభ్యులు, గ్రామ నాయకులు, మహిళలు, యువతి యువకులు ఉల్లాసంగా పాల్గొన్నారు.



# గణనాధునికి ప్రత్యేక పూజలు చేసిన పిఎసిఎస్ చైర్మన్ బుర్కుంట సతీష్,

వార్త మిర్రర్ శంషాబాద్ శంషాబాద్ మండల పరిధిలోని నర్ఖూడ గ్రామంలో బుధవారం శ్రీ చైతన్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నిమర్జనం కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ బుర్కుంట సతీష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సతీష్ తో పాటు గ్రామస్తులు చందనవెల్లి శ్రీనివాస్, పర్వతం వెంకటయ్య, ఎర్ర సిద్ధులు, జగన్, పిల్లి నరసింహా, పర్వతం ప్రవీణ్ కుమార్, మల్లేష్,ప్రభు, గణేష్,భాస్కర్,నవీన్, తదితరులు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కేటీఆర్ ఓ బచ్చ రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణ పై మాట్లాడే అర్హత ఉందా

### రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

మిర్యాలగూడ సెప్టెంబర్ 18:-( వార్త మిర్రర్) కేటీఆర్ బచ్చగా రాజీవ్ గాంధీ విగ్రహాన్ని గాంధీభవన్ కి పంపిస్తావా బచ్చా మాటలు మానుకోవాలని రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎద్దేవా చేశారు. బుధవారం రాత్రి స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు మూడవ స్థానంలో కూర్చోబెట్టినప్పటికీ ఇంకా తెలుసుకోలేకపోతు న్నాడన్నారు.అతని ఆరోగ్యం గురించి ఒకసారి ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. మిర్యాలగూడ పట్టణంలో 180 కోట్ల రూపాయలతో చేపట్టిన నాలుగు అండర్ పాస్ ల నిర్మాణాన్ని త్వరలో పూర్తి చేస్తామన్నారు.వారం రోజుల్లో పనులు ప్రారంభిస్తాం.. అప్పటివరకు వై జంక్షన్ లో ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు.హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారి ని జీఎంఆర్ సంస్థకు అప్పగిస్తే.. పనులు చేయకపోవడంతో 1600 కోట్ల రూపాయలు విలువైన ఒప్పందాన్ని ఫోర్ క్లోజ్ చేయించి కొత్తగా పనులు ప్రారంభించేందుకు ఈనెల 24న టెండర్లు పిలవనున్నామన్నారు.నవంబర్ మొదటి వారం లేదా రెండవ వారంలో విజయవాడ- హైదరాబాద్ జాతీయ రహదారి 6 లైన్ల విస్తరణ పనులు ప్రారంభిస్తామన్నారు.నల్లగొండ జిల్లాలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు చేపట్టింది కాంగ్రెస్ పార్టీ అని, లైనింగ్ చేపట్టింది కాంగ్రెస్ పార్టీ.. అప్పటినుంచి ఇప్పటివరకు కాలువను ముట్టుకోలేదన్నారు.నాగార్జునసాగర్ ఎడమ కాలువ ద్వారా ఐటిపాముల వరకు గ్రావిటీతో రెండు పంటల కు నీరు పారించుకొని మన రైతులు వ్యవసాయం చేస్తున్నామన్నారు .భవిష్యత్తులో వచ్చే ప్రమాదాన్ని గుర్తించే తాను ఎస్ఎల్బిసిని ప్రతిపాదించానన్నారు.చెరువులు నింపుకుంటే భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు.ఎస్ఎల్బిసి సొరంగం పనులు పూర్తయితే 4 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది అందుకే 2 ఏళ్లలో ఎస్ఎల్ బిసిని పూర్తి చేసేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నాన్నన్నారు.ఈనెల 20న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డితో కలిసి ఎస్ఎల్బీసీని సందర్శించను న్నామన్నారు.ఎస్ఎల్బిసి తో పాటు ఆలేరు భువనగిరి తదితర నియోజకవర్గాలలో ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు బడ్జెట్లో



నిధులు పెట్టామన్నారు.ఆర్ అండ్ బి ద్వారా ఆరునెలల్లో జిల్లాకు 516 కోట్లు తీసుకువచ్చామన్నారు. మరిన్ని నిధులు తెచ్చి జిల్లా వ్యాప్తంగా రోడ్లు అభివృద్ధి చేస్తామన్నారు. న్యాక్ సహకారంతో మిర్యాలగూడలో 10 కోట్ల రూపాయలతో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు మంజూరు చేశామన్నారు.నీళ్లు, నిధులు, నియామకాలతో తమ ప్రభుత్వం ముందుకెళుతున్నదన్నారు. మిర్యాలగూడ పట్టణంలో మౌలిక వసతులు కల్పిస్తాం, రోడ్లు నిర్మిస్తామన్నారు. గత ప్రభుత్వం ఏడు లక్షల కోట్ల అప్పులు చేసిందన్నారు.రెండు లక్షల కోట్లతో కాళేశ్వరాన్ని కట్టింది.. ప్రాజెక్టు కూలిందన్నారు.నల్లగొండ ఎంపీ రఘువీర్ రెడ్డి అమృత్ పథకం కింద మిర్యాలగూడ పట్టణానికి రూ.316 కోట్లు తీసుకువచ్చారన్నారు.దీంతో ఎస్టీపీ నిర్మాణం, 20 ఎంఎల్డీ తాగునీటి ట్యాంకులు నిర్మాణాన్ని డ్రైనేజ్ చేపట్టను న్నామన్నారు.వచ్చే నెలలో రేషన్ కార్డులతో పాటు, ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు.500 రూపాయలకే ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామన్నారు. 200 యూనిట్ల లోపు వారికి జీరో విద్యుత్తు అందిస్తున్నాం.డిసెంబర్లో యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ద్వారా ఒక యూనిట్ ను, మార్చిలో రెండో యూనిట్ ద్వారా నాలుగు వేల మెగావాట్ల విద్యుత్ ఇస్తామన్నారు.



### శంషాబాద్ బస్టాండ్ వద్ద గణేష్ లడ్డూ వేలం పాటలో 64,000 వేలకు దక్కించుకున్న మాదిరెడ్డి రాజిరెడ్డి,

వార్త మిర్రర్ శంషాబాద్ శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని ఆర్టీసీ బస్టాండ్ వద్దనున్న వినాయక టెంపుల్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం లడ్డు వేలం పాట పోటాపోటీగా కొనసాగింది రాల్లగూడ కాలనీకి చెందిన సప్తగిరి మెడికల్ షాప్ యజమాని మాది రెడ్డి, రాజిరెడ్డి, వేలంపాటలో పోటా పోటీగా పాల్గొని 64 వేలకు పవిత్రమైన వినాయకుని లడ్డూ దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.బి నగర్ కౌన్సిలర్ భర్త బుచ్చిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు మంగలి పాండు, టాప్ బేకరీ యజమాని శ్రీనివాస్ అన్న, శంషాబాద్ సీనియర్ జర్నలిస్టు కే.యాదయ్య, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కారడవిలో 'పొదెం' పర్యటన ములుగు జిల్లా అటవీ ప్రాంతంలో

### -ధ్వంసమైన అటవీ వృక్షాల పరిశీలన

### అటవీ అభివృద్ధికి ప్రణాళికలు

### అటవీ చైర్మన్ కు అధికారులు అపూర్వ స్వాగతం

తాడ్వాయి, సెప్టెంబర్ 18,వార్త మిర్రర్, అది కీకరారణ్యం.దట్టమైన దండకారణ్యం .అయితేనేం... కాలినడకన వెళ్లాలనుకున్నారు. అనుకున్నదే తడవుగా అరణ్యంలో అడుగు పెట్టారు. ఇటీవల ప్రకృతి వ్యాపారీత్యాలకు ధ్వంసమైన అటవీ వృక్షాల పరిశీలనకు పూనుకున్నారు. కాకుల దూరని కారడవిలో కిలోమీటర్ల కొద్దీ కాలినడకన పయనించారు. ఇంతకీ ఎవరంటే..వారే తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పొదెం వీరయ్య .ఈ ఘటన బుధవారం ఉదయం ములుగు జిల్లాలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు... ఇటీవల కురిసిన భారీ వర్షాలు, ప్రకృతి వైపరీత్యంతో ములుగు జిల్లాలో భారీగా అటవీ సంపద దెబ్బతింది. దాదాపు 500 ఎకరాల్లో అటవీ వృక్షాలు ధ్వంసమయ్యాయి. ఈ విషయం తన దృష్టికి రావడంతో తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య బుధవారం ములుగు జిల్లా అటవీ ప్రాంత పరిశీలన పర్యటన పెట్టుకున్నారు. ఇందులో భాగంగా ఉదయమే ములుగు హెడ్ క్వార్టర్ కు ఆయన చేరుకున్నారు. అటవీ అభివృద్ధి కార్పొరేషన్ శాఖ అధికారులు ములుగు వద్ద చైర్మన్ 'పొదెం'కు ఘనస్వాగతం పలికారు. తరువాత తాడువాయి చేరుకున్న వారికి జిల్లా అదనపు కలెక్టర్, చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్, జిల్లా అటవీ అధికారి, డివిజనల్ ఫారెస్ట్ అధికారులు, స్థానిక కాంగ్రెస్ శ్రేణులు, పొదెం అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆహ్వానించారు. అనంతరం 'పొదెం' కాలి బాటన అటవీ మార్గాన వెళ్లారు. ముందుగా వారికి అటవీ అధికారులు ఏర్పాటు చేసిన ఈ ప్రకృతి ప్రకోపానికి సంబందించిన ఫోటో ఎక్విబిషన్ %ణఖీ% వివరించారు, కిలోమీటర్ల కొద్ది నడిచి ప్రకృతి వైపరీత్యంతో ధ్వంసమైన వృక్షాలను పరిశీలించారు.లికారడవిలో 'పొదెం' పర్యటన ములుగు జిల్లా అటవీ ప్రాంతంలోలి - ధ్వంసమైన అటవీ వృక్షాల పరిశీలన - అటవీ అభివృద్ధికి ప్రణాళికలు- అటవీ చైర్మన్ కు అధికారులు అపూర్వ స్వాగతం అది కీకరారణ్యం. దట్టమైన దండకారణ్యం.అయితేనేం... కాలినడకన వెళ్లాలనుకున్నారు. అనుకు న్నదే తడవుగా అరణ్యంలో అడుగు పెట్టారు. ఇటీవల ప్రకృతి వ్యాపారీత్యాలకు ధ్వంసమైన అటవీ వృక్షాల పరిశీలనకు పూనుకున్నారు. కాకుల దూరని కారడవిలో కిలోమీటర్ల కొద్దీ కాలినడకన పయనించారు. ఇంతకీ ఎవరంటే..వారే తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య .ఈ ఘటన బుధవారం ఉదయం ములుగు జిల్లాలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు... ఇటీవల కురిసిన భారీ వర్షాలు, ప్రకృతి వైపరీత్యంతో ములుగు జిల్లాలో భారీగా అటవీ సంపద దెబ్బతింది. దాదాపు 500 ఎకరాల్లో అటవీ వృక్షాలు ధ్వంసమయ్యాయి. ఈ విషయం తన దృష్టికి రావడంతో తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య గారు బుధవారం ములుగు



జిల్లా అటవీ ప్రాంత పరిశీలన పర్యటన పెట్టుకున్నారు. ఇందులో భాగంగా ఉదయమే ములుగు హెడ్ క్వార్టర్ కు ఆయన చేరుకున్నారు. అటవీ అభివృద్ధి కార్పొరేషన్ శాఖ అధికారులు ములుగు వద్ద చైర్మన్ 'పొదెం'కు ఘనస్వాగతం పలికారు. తరువాత తాడువాయి చేరుకున్న వారికి జిల్లా అదనపు కలెక్టర్, చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్, జిల్లా అటవీ అధికారి, డివిజనల్ ఫారెస్ట్ అధికారులు, స్థానిక కాంగ్రెస్ శ్రేణులు, పొదెం అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆహ్వానించారు. అనంతరం 'పొదెం' కాలి బాటన అటవీ మార్గాన వెళ్లారు. ముందుగా వారికి అటవీ అధికారులు ఏర్పాటు చేసిన ఈ ప్రకృతి ప్రకోపానికి సంబందించిన ఫోటో ఎక్విబిషన్ %ణఖీ% వివరించారు, కిలోమీటర్ల కొద్ది నడిచి ప్రకృతి వైపరీత్యంతో ధ్వంసమైన వృక్షాలను పరిశీలించారు. వృక్షాల పెంపకం తీరును పరిశీలించారు. దట్టమైన అరణ్యమైనప్పటికీ పొదెం ఉత్సాహంగా నడిచి, అందరినీ ఉల్లాసపరిచారు. ఈ సందర్భంగా అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ అధికారులతో, స్థానిక ఫారెస్ట్ శాఖ అధికారులతో తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ 'పొదెం' వీరయ్య గారు సమావేశం అయ్యారు. అటవీ అభివృద్ధికి కావలసిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. నష్టం పై అంచనా వేసి నివేదికలు పంపించాలని తెలిపారు. అటవీ సంరక్షణ ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని, వృక్షాలను మనం కాపాడితే అవి మనల్ని కాపాడతాయని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డా. ప్రభాకర్ , డీఎఫ్ఓ రాహుల్ జాదవ్, అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ ములుగు గారు, ఎఫ్డిసి మాధవి, ఏటూరునగరం తదితరులు పాల్గొన్నారు వృక్షాల పెంపకం తీరును పరిశీలించారు. దట్టమైన అరణ్యమైనప్పటికీ పొదెం ఉత్సాహంగా నడిచి, అందరినీ ఉల్లాసపరిచారు. ఈ సందర్భంగా అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ అధికారులతో, స్థానిక ఫారెస్ట్ శాఖ అధికారులతో తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ 'పొదెం' వీరయ్య సమావేశం అయ్యారు. అటవీ అభివృద్ధికి కావలసిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. నష్టం పై అంచనా వేసి నివేదికలు పంపించాలని తెలిపారు. అటవీ సంరక్షణ ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని, వృక్షాలను మనం కాపాడితే అవి మనల్ని కాపాడతాయని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డా. ప్రభాకర్ గారు, డీఎఫ్ఓ రాహుల్ జాదవ్, అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ ములుగు , ఎఫ్డిసి మాధవి, ఏటూరునగరం పాల్గొన్నారు




### ప్రతిభ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిది సెప్టెంబర్ 18

చౌటుప్పల్ చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలో గల విద్యానగర్ లో ఉన్న ప్రతిభ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో బుధవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో "స్వచ్ఛతాహి సేవ-2024" కార్యక్రమంలో భాగంగా కళాశాల పరిసరాలు శుభ్రం చేస్తూ కళాశాల విద్యార్థులచే మానవహారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహారెడ్డి హాజరై మాట్లాడుతూ .. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, భూగర్భ జలాలను పెంచే బాధ్యత నేటి పౌరులపై ఉందని, పరిశుభ్రత మనందరి బాధ్యత అని తెలిపారు. అనంతరం విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ గారిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ తాడూరి శిరీష పరమేష్, కళాశాల కరస్పాండెంట్ శ్రీమతి సిలివేరు ధనలక్ష్మి, కళాశాల ప్రిన్సిపాల్ సిలివేరు శ్రీనివాస్, నాయకులు పేరేపల్లి స్వామి, తాడూరి వెంకటేష్, చింతల సాయిలు, మున్సిపల్ సిబ్బంది, పర్యావరణ ఇంజనీర్ రేణు కుమార్, వార్డు ఆఫీసర్ మహేష్, రాజేందర్, మేనేజర్ లింగయ్య, బిల్ కలెక్టర్, బాలరాజు, భాస్కర్, కళాశాల అధ్యాపకులు బి పూజ, డి పూజ, సిహెచ్ యువరాజు, బి శ్వేత, ఏం సంధ్య, జాన్ తదితర కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# దేవరకొండ మైనార్టీ గురుకులాల్లో ముగ్గురు విద్యార్థులు అదృశ్యం

**పాఠశాల సిబ్బంది వేధింపులు తాళలేక విద్యార్థులు పరార్**

**విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారాలను పాఠశాల సిబ్బంది ప్రిన్సిపాల్**

**గురుకులాల్లో వరుస సంఘటనలతో భయభ్రాంతులకు గురవుతున్న విద్యార్థులు తల్లిదండ్రులు**

**తమకేమి తెలియదు అంటూ మాట దాట వేస్తున్న పాఠశాల సిబ్బంది**

**ప్రభుత్వ పరమైన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు విద్యార్థి సంఘాలు డిమాండ్**



దేవరకొండ సెప్టెంబర్ 18 వార్త మిర్రర్ ::ప్రభుత్వ గురుకులాలలో విద్యార్థులకు కనీస రక్షణ లేకపోగా విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తూ విద్యార్థులను గురుకులాలలో చేర్పించాలంటే తల్లిదండ్రులు జంకుతున్నారు. గురుకులాలలో పనిచేసే సిబ్బంది తీరు నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా నిలిచిన తెలంగాణ రాష్ట్ర మైనార్టీ గురుకుల పాఠశాల సిబ్బంది పనితీరు......!!!!!దేవరకొండ మండలం కొండ భీమనపల్లి పరిధి లోని తెలంగాణ రాష్ట్ర మైనార్టీ గురుకుల పాఠశాల %డ% కళాశాలలో పదవ తరగతి చదువుతున్న ముగ్గురు విద్యార్థులు అదృశ్యమైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈనెల 16వ తేదీ న సోమవారం నాడు మైనార్టీ గురుకుల లో పదవ తరగతి చదువుతున్న ముగ్గురు విద్యార్థులు ఎస్.కె తోఫిక్ ఉమార్ (గ్రామం జానపహాడ్), ముజీబ్ (హజార్ గూడెం అనుముల మండలం),అబ్దుల్ రెహమాన్ (కొండమల్లేపల్లి మండలం గుమ్మడవెల్లి) గ్రామానికి చెందిన ముగ్గురు విద్యార్థులు పాఠశాల లో సోమవారం నాడు సెలవు దినం కావడంతో పక్కనే ఉన్న బీసీ గురుకులాల నుండి మధ్యాహ్నం సమయంలో పాఠశాలల్లోకి వస్తూ ఉండంగా వారిని గమనించిన పాఠశాల స్టాఫ్ నర్స్ జ్యోతి ఆ ముగ్గురు విద్యార్థులను తనిఖీ చేయగా విద్యార్థుల వద్ద కళ్ళు ప్యాకెట్లు ఉండడంతో వెంటనే స్టాఫ్ నర్స్ జ్యోతి వారి వద్ద ఉన్న కళ్ళు ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని ఆ ప్యాకెట్లు ఎవరు ఇచ్చారని మందలించడంతో విద్యార్థులు మాట దాటవేస్తూ బిర్యానీ ప్యాకెట్లని తీసుకున్నామని విద్యార్థులు చెప్పడం తో స్టాఫ్ నర్స్ వెంటనే జిల్లా ఉన్నతాధికారులకు విషయాన్ని తెలియపరిచారు. వెంటనే పాఠశాలలో జరిగిన సంఘటనను వారి యొక్క తల్లిదండ్రులకు తెలియపరచడం తల్లిదండ్రులు పాఠశాలకు ఎప్పుడు రావాలో తప్పు తెలియపరచాలని తల్లిదండ్రులు కోరగా స్టాఫ్ నర్స్ జ్యోతి పాఠశాలలో మంగళవారం నాడు ప్రిన్సిపల్ రావడంలేదని తల్లిదండ్రులు బుధవారం నాడు పాఠశాలకు రావాలని తల్లిదండ్రులకు జ్యోతి తెలియపరిచారు. సోమవారం నాడు విద్యార్థులను మందలించిన స్టాఫ్ నర్స్ జ్యోతి అదే రోజు రాత్రి సమయంలో విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తూ విద్యార్థులను మీరు చేసిన తప్పును నీ తల్లిదండ్రులకు తెలియపరచామని జిల్లా నుండి ఉన్నతాధికారులు వస్తున్నారు అనే విషయాన్ని పదేపదే విద్యార్థులకు తెలియపరచడంతో భయభ్రాంతులకు గురైన విద్యార్థులు ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో మంగళవారం నాడు 17వ తేదీన పాఠశాలలో ఉదయం అల్పాహారం తీసుకున్న అనంతరం పాఠశాలలో ముగ్గురు విద్యార్థులు కనిపించకపోవడంతో ఆరా తీయగా



ముగ్గురు విద్యార్థులు కనపడకపోవడంతో వారి యొక్క పెట్టాలలో తనిఖీ చేయగా విద్యార్థులు రాసిపెట్టిన లభించగా ఆ లేఖ తమను తల్లిదండ్రులు మిత్రులు క్షమించాలని, పాఠశాల సిబ్బంది తమను వేధిస్తున్నారని, తాము మానసికంగా కృంగిపోయి పాఠశాల నుండి వెళ్ళిపోతున్నట్లుగా ఆ లేఖ రాసి నా లెటర్ పూర్తిగా గమనించిన పాఠశాల సిబ్బంది ప్రిన్సిపల్ వెంటనే పట్టణంలోని పోలీస్ స్టేషన్లో సాయంత్రం ముగ్గురు విద్యార్థులు అదృశ్యమైన ఘటనపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పాఠశాలలో ఇంత జరుగుతున్న కనీసం విద్యార్థులు పాఠశాల నుండి పారిపోయిన విషయాన్ని తల్లిదండ్రులకు తెలియపరచకపోవడం గమనార్హం..విద్యార్థుల తల్లిదండ్రులు విషయం తెలుసుకున్న అనంతరం బుధవారం నాడు పాఠశాలకు చేరుకుని పాఠశాల ప్రిన్సిపాల్ సిబ్బందిని ఆరా తీయగా తమకేమీ తెలియదు అంటూ విద్యార్థులు చేసిన తప్పుకు సిబ్బంది వారిని నొప్పించలేదని చెప్పడంతో విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల సిబ్బందిపై మండిపడ్డారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు చెప్పాల్సిన ఉపాధ్యాయులే విద్యార్థులను మానసికంగా వేధించడం విద్యార్థులను తెలిసి తెలియక చేసిన తప్పు ను పదేపదే ఎత్తిచూపడం వారి మానసిక ధైర్యాన్ని కోల్పోయే విధంగా మాట్లాడడం వై విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ప్రిన్సిపాల్ సిబ్బందిపై అసహనం వ్యక్తం చేశారు. పాఠశాలలో కనీసం ఆహారం కూడా సరిగ్గా ఉండకపోవడం, పాఠశాల పనితీరుపై విద్యార్థులు ఎప్పటికప్పుడు తల్లిదండ్రులకు సమాచారం ఇస్తున్నారని తల్లిదండ్రులే విద్యార్థులకు సర్ది చెబుతూ పాఠశాలకు పంపించామని తల్లిదండ్రులు తమ ఆవేదన వెళ్లబుచ్చారు. కనీసం విద్యార్థులకు కనిపించడం లేదని తమకు సమాచారం ఇవ్వకపోవడం పాఠశాల ప్రిన్సిపల్ యజమాన్యం పనితీరుపై తల్లిదండ్రులు జిల్లా ఉన్నతాధికారులు రాష్ట్ర అధికారులు చర్యలు తీసుకోవాలని, తమ పిల్లలను తమకు అప్పగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు వేడుకుంటున్నారు. ఉన్నత చదువులు చదివించాలని సదుద్దేశంతో విద్యార్థులకు సర్ది చెబుతూ గురుకులాల్లో అన్ని సౌకర్యాలతో ప్రభుత్వం విద్యార్థులపై చొరవ తీసుకుంటుంటే పాఠశాలలో పనిచేసే సిబ్బంది విద్యార్థులపై మానసికంగా వారిని ఇబ్బందులకు గురి చేయడం, ఇదేంటని ప్రశ్నించిన వారిపై కఠినంగా వ్యవహరించడం ప్రస్తుత కాలంలో గురుకులాల్లో జరుగుతున్న సంఘటనలకు పూర్తిగా సిబ్బంది నిర్లక్ష్య, వైఖరికి నిదర్శనంగా గురుకులాల్లో సిబ్బందిదే ఇష్టరాజ్యం వారు ఆడిందే ఆట పాడిందే పాట. ఇలాంటి వారిపై ప్రభుత్వపరమైన చర్యలు, మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన నియమ నిబంధనలతో వారిపై చర్యలు తీసుకొని ఆదేశాలు ఇవ్వాలని తల్లిదండ్రులు విద్యార్థి సంఘాలు ప్రభుత్వాన్ని కోరుతున్నరు....



### కిష్టంపేటలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు పండగను ఘనంగా నిర్వహించిన బిజెపి శ్రేణులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 18 రాయికల్ మండలంలోని కిష్టంపేట గ్రామంలో భారత దేశ ప్రధాని నరేంద్ర మోదీ 74వ జన్మదిన వేడుకలు మంగళవారం రోజున ఘనంగా నిర్వహించారు. టపాకాయలు కాల్చి కేక్ కట్ చేశారు. ఆలాగే దేశ వ్యాప్తంగా ప్రధాని పుట్టినరోజు సంబరాలను బీజేపీ శ్రేణులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కిష్టంపేట బిజెపి గ్రామ అధ్యక్షుడు ఆడెపు సురేష్ మాట్లాడుతూ ప్రధాని మోదీ... గుజరాత్‌లోని వాద్‌నగర్‌లో 1950 సెప్టెంబర్ 17న జన్మించారు. ఆయన పూర్తి పేరు నరేంద్ర దామోదర్‌దాస్ మోదీ. దామోదర్ దాస్ మోదీ- హిరాబెన్ దంపతుల కుమారుడు. ఆరుగురు సంతానంతో మోదీ మూడవ వాడు. ఒంటరి జీవితం అంటే ఇష్టపడే మోదీ.. చిన్నతనంలో పెద్దలు బలవంతంగా చేసిన పెళ్లిని తిరస్కరించారు. మోదీ పుట్టినరోజు సందర్భంగా... దేశంలోని ప్రముఖులు, నాయకులు, ప్రజలు శుభాకాంక్షలు చెప్తున్నారు. కళాకారులు కూడా తమదైన పద్ధతిలో ప్రధానికి విషెస్ చెప్తున్నారు. మోడీ భారత ప్రధాని అయిన నుండి భారతదేశ పేరు ప్రఖ్యాతలు నలుమూలల వ్యాప్తి చెందాయి. భారతదేశాన్ని విశ్వ గురువుగా మార్చటానికి చేస్తున్న కృషికి వారికి ధన్యవాదాలు తెలుపుతున్న%శీ% అన్నారు.

ఈ కార్యక్రమంలో బిజెపి గ్రామ శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆడెపు సురేష్, ఆవుల రాజశేఖర్, బీజేవైఎం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వేములవాడ మహేష్ గాజెంగి విష్ణువర్ధన్, సీనియర్ నాయకులు సల్ల నారాయణ గౌడ్, ఆడెపు శంకరయ్య, నల్లాల మల్లేష్, ఏలేటి మధు, సిరిపురం సురేష్, నల్లాల మహేష్, తిరుమల హరీష్, చల్ల శ్రీకర్, శ్రీకాంత్ గౌడ్,కట్ట శ్రీనివాస్, నగేష్ గౌడ్, రాజం, మ్యాకల శ్రీనివాస్, సూర్య భాయ్, ఆడెపు నరేందర్, వంగ నరసయ్య,ఇత్తడి మహేష్, బోగ హరి కృష్ణ, ముల్క వెంకటేష్ భోగ నిరాజ్, శంకరయ్య, సాయికుమార్, తంగెళ్ల రెడ్డి, పొట్టవత్తిని గంగాధర్, ముల్క శ్రీనివాస్ గ్రామ ప్రజలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.